WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం, 29 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 87
పేజీలు: 08 | వెల: రూ.2:00




## బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు కసరత్తు

### సజ్జనార్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు

హైదరాబాద్, మార్చి28(సాక్ష్యం): బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

మిగతా 2 లో..



## మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

### కేంద్రం అనుమతి కోరేందుకు ప్రయత్నాలు

హైదరాబాద్, మార్చి28(సాక్ష్యం): మెట్రోకు ఈ మధ్యకాలంలో నష్టాలు వస్తుండటంతో హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ రేట్లు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు ఎల్అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) సంస్థ అధికారులు ప్రయత్నిస్తున్నారు. రోజుకు

మిగతా 2 లో..

# అతలాకుతలం

## మయన్మార్, థాయిలాండ్‌లో భారీ భూకంపం

- భూకంపం తాకిడికి 167 మంది దుర్మరణం
- 300కు పైగా గాయపడ్డారని సమాచారం
- తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- మయన్మార్ రాజధాని నేపిడా అతలాకుతలం
- భూకంప తీవ్రతకు పలుభవనాలు నేలమట్టం
- శిథిలాలను పరిశీలించిన సైనిక ప్రతినిధి
- భూకంపాలనూ ప్రధాని మోడీ ఆరా
- మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట
- బ్యాంకాక్ పర్యటనలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్
- భూకంపం నుంచి బయటపడ్డట్లు సమాచారం



న్యూఢిల్లీమార్చి28(సాక్ష్యం): మయన్మార్, థాయిలాండ్ దేశాలు శుక్రవారం భారీ భూకంపం తాకిడికి విలవిలలాడాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 167 మంది మరణించారని, 300 మందికిపైగా గాయపడ్డారని తెలుస్తోంది. అయితే సహాయక చర్యల్లో భాగంగా శిథిలాలను తొలగిస్తున్నారు. దీంతో మరికొందరు వాటికింద ఉండే అనుమానం ఉందని భావిస్తున్నారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నట్లు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. జనం వీధుల్లో, రోడ్లపైనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కుప్పకూలినప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా,

మిగతా 2 లో..

# భావస్వేచ్ఛను గౌరవించాలి

### అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది

## సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి28(సాక్ష్యం): కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని

మిగతా 3 లో..





## ఎస్ఎల్‌బిసి వద్ద కొనసాగుతున్న సహాయకచర్యలు

- టన్నెల్‌లో మరో మృతదేహం గుర్తింపు
- చనిపోయిన వారి ఆచూకీ కోసం నిరంతరంగా శ్రమ

నాగర్‌కర్నూల్,మార్చి28(సాక్ష్యం): నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సొరంగం లోపల జరుగుతున్న సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరాయంగా పనిచేస్తున్న సహాయక బృందాల సహాయక చర్యలపై

మిగతా 3 లో..

# జాతీయ హొదా ఇవ్వలేం

### పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై కేంద్రం వెనక్కు

హైదరాబాద్, మార్చి28(సాక్ష్యం): కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ



చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రజల్‌శక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హొదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు

**పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉ ందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.**

తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసింది

### బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి

- ఆత్మహత్యల తెలంగాణగా మారింది
- సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం
- ఇది ప్రకృతి విధ్వంసకర చర్య మాత్రమే
- కాంగ్రెస్ విధానాలతో కుప్పకూలిన రియల్ రంగం
- ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు



వరంగల్, మార్చి28(సాక్ష్యం): నాటి బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితే... 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసిందని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని,

మిగతా 2 లో..



## చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

### బీఆర్ఎస్ నేతలు వినోద్, తదితరుల వెల్లడి

హన్మకొండ,మార్చి28(సాక్ష్యం): హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని మాజీ ఎంపి వినోద్ కుమా÷- అన్నారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ

మిగతా 3 లో..

## అర్హులందరికీ కార్డులు, సన్నబియ్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి

నల్లగొండ,మార్చి28(సాక్ష్యం): అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో

మిగతా 2 లో..



# సంపాదకీయం


## వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి. ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్ధరహితమైన విషయం.

## అర్హులందరికీ కార్డులు, సన్నబియ్యం

మొదటిపేజీ తరువాయి..

సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం ఆందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నాం. కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే బియ్యం ఇస్తాం. రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు- ఖర్చు చేస్తున్నాయని ఉత్తమ్ తెలిపారు. ఇప్పటికే కార్డుకు అర్హుల జాబితా సిద్ధం అయ్యిందన్నారు. సిఎం రేవంత్ చేతుల మీదుగా పథకం ప్రారంభం అవుతుందని అన్నారు.



## 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసింది



మొదటిపేజీ తరువాయి..

అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమాధి, మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలన్నారు. హైదరాబాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం విక్రయాలు తగ్గాయని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ పాలనలో ఎన్ని దారుణాలు చూడాలోనని ఆందోళన వ్యక్తంచేశారు.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకపూరిత నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం ఒక పెద్ద హరిత ప్రాంతాన్ని కోల్పోనుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్య చేశారు. కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాదు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటనపై కూడా ఆయన స్పందించారు. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని తప్పుగా పేర్కొన్నారు. అయితే, విద్యార్థులు, అధ్యాపకుల సమాచారాన్ని ప్రకారం, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 700కు పైగా పుష్ప వృక్ష జాతులు, 10 రకాల సస్తన ప్రాణులు, 15 రకాల సరీసృపాలు , 200కి పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాదు, అక్కడి శిలా నిర్మాణాలు ఏకంగా బిలియన్ సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబడుతూ, ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఓ విపరీతమైన నిర్ణయం.

ఒక వైపు ప్రకృతి రక్షణ అంటూ మాట్లాడుతూ, మరోవైపు ప్రకృతి నాశనానికి పాల్పడటం ఆశ్చర్యకరం. ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే చర్య అని మండిపడ్డారు.

ఈ నేపథ్యంలోఈ అవివేకపు విధానాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను!అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నగర అభివృద్ధి, రియల్ ఎస్టేట్ పరిస్థితి, ప్రభుత్వ పాలనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేస్తూ, గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో నగరం సౌభాగ్యంగా ఎదిగిందని, కానీ 15 నెలల కాంగ్రెస్ పాలనలో అభాగ్యంగా మారిందని విమర్శించారు. హైదరాబాద్ నగరాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలోని రియల్ ఎస్టేట్ మార్కెట్ పూర్తిగా కుంచించుకుపోయిందని తెలిపారు. పేదల ఇళ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్న ప్రభుత్వం, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు చేస్తోందని విమర్శించారు. గత త్రైమాసికంలో హైదరాబాద్‌లో ఇండ్ల విక్రయాలు 49శాతం తగ్గాయని, ఆఫీస్ లీజింగ్ రంగం 41శాతం క్షీణించిందని గణాంకాలతో తెలిపారు. వ్యవసాయ రంగంలో మాత్రమే కాదు, రియల్ వ్యాపారుల పరిస్థితి కూడా దారుణంగా మారిందని, కాంగ్రెస్ పాలనలో వ్యాపారస్తులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. కేటీ-ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి పరోక్షంగా హితబోధ చేశారు. కూల్చడం కంటే కట్టడాన్ని నేర్చుకోవాలని, అబద్ధాల కన్నా అభివృద్ధిని ప్రోత్సహించాలని సూచించారు. 'జాగో తెలంగాణ జాగో!' అంటూ తెలంగాణ ప్రజలను అప్రమత్తం చేశారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి, హైదరాబాద్ నగరాభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై కేటీఆర్ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



# అతలాకుతలం

90 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటి వరకు ఏడుగురిని కాపాడారు. మయన్మార్‌లోనే నిమిషాల వ్యవధిలో ఆరు భూకంపాలు సంభవించాయి. ఈ భూకంపం ప్రభావంతో భారత్, చైనా, వియత్నాం, బంగ్లాదేశ్‌లలో కూడా భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అయితే ఆయా దేశాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4వరకు పరిమితం కావడంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. మయన్మార్ రాజధాని నేపిడా, మాండలే సహా ఆరు ప్రాంతాలు, రాష్ట్రాల్లో ఎమర్జన్సీ ప్రకటించారు. భూప్రకంపల ప్రభావంతో రెండవ పెద్ద నగరం మాండలేలో ఐకానిక్ వంతెన కుప్ప కూలిపోయింది. నగరంలో భూప్రకంపన తీవ్రత 6.4గా నమోదైంది. దేశంలో పలు చోట్ల ఎత్తైన ప్రార్థనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందజేయాలని ప్రపంచ దేశాలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. భూకంపం ప్రధాన కేంద్రం వాయవ్య నగరం సగాయింగ్‌లో 10 నుంచి 30 కిమీ లోతులో ఉన్నట్లు- యుఎస్‌జిఎస్ తెలియజేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం భూకంపం వల్ల గణనీయ స్థాయిలో నష్టం సంభవించిందని రెడ్ క్రాస్ తెలియజేసింది. 'మానవతావాద సాయం అవసరాలపై సమాచారం ఇంకా సమీకరిస్తున్నాం' అని సంస్థ తెలిపింది. బ్యాంకాక్‌లో కుప్పకూలిన భవనం ప్రదేశం నుంచి శిథిలాలు తన ట్రక్కును బలంగా తాకినప్పుడు ఒక నిర్మాణ కార్మికుడు దుర్మరణం చెందగా, శిథిలాల కింద మరొకరు నలిగిపోయినట్లు చెప్పాడు. మొత్తం ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు-, 90 మంది గల్లంతైనట్లు థాయిలాండ్ రక్షణ శాఖ మంత్రితెలిపారు. ప్రస్తుతం సాగుతున్న రక్షణ, సహాయ కార్యక్రమాల గురించి ఆయన ఇతర వివరాలు తెలియజేయలేదు. కానీ, కూలిపోయిన భవనం వెలుపల నుంచి ఇప్పటి వరకు ఏడుగురిని రక్షించినట్లు- సహాయక సిబ్బంది తెలిపారు. బ్యాంకాక్‌కు ప్రముఖ చతుచాక్ మార్కెట్ సమీపంలో భవనం కూలిపోయినప్పటి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, టాప్‌లో ఒక క్రేన్ ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలినప్పుడు దుమ్ము ధూళి వ్యాపించగా, జనం భయంతో కేకలు వేస్తూ పరుగులు తీయడం కనిపించింది. భూకంపం ధాటికి భవనాలు అటూ ఇటూ ఊగిపోవడంతో జనం రోడ్లపైకి పరుగులు పెట్టారు. భారీ భవంతులపైన ఉన్న స్విమ్మింగ్ పూల్స్ నుంచి జలధారలు కిందికి రావడం కనిపించింది. పలు చోట్ల శిథిలాల నుంచి రక్షించమని ఆర్తనాదాలు వినిపించాయి. బ్యాంకాక్‌లో ఇతర ప్రదేశాల్లో తమ భవనాల్లో నుంచి ఖాళీ చేయించిన ప్రజలను దూరంగా ఉండవలసిందని హెచ్చరించారు. భూకంపం తీవ్రతకు మయన్మార్ రాజధాని నేపిడా అతలాకుతల మయ్యింది. అనేక భవనాలు కుప్పకూలాయి. మయన్మార్ దేశవ్యాప్తంగా చాలా చోట్ల భవనాలు, పాత వంతెనలు కుప్పకూలినట్లు వార్తలొస్తున్నాయి. ఇందులో ఓ వేయి పడకల ఆస్పత్రి కూడా ఉందన్న వార్త ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనలో ఎవరైనా మరణించిందీ, ఎంతమంది గాయపడ్డదీ తెలియాల్సి ఉంది. శిథిలాల కింద ఎందరున్నారన్న దానిపై ఆరా తీస్తున్నారు. సహాయక చర్యలు సాగుతున్నాయి. క్షతగాత్రుల సంఖ్య అధికంగానే ఇక్కడే ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఇక్కడ అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఓ ఆంగ్లవార్తా సంస్థ కూడా పేర్కొంది. చాలా మంది తమ ఆత్మీయుల కోసం శిథిలాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు. నేపిడాలో క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న ఆసుపత్రిని మిలటరీ చీఫ్ మిన్ ఆంగ్ లయాంగ్ సందర్శించారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాపకులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మయన్మార్‌లో శుక్రవారం మధ్యాహ్నం భారీ భూకంపాలు చోటు- చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ భూకంపాల ప్రభావం కారణంగా బ్యాంకాక్‌లో భారీ భూప్రకంపనలు సంభవించాయి. ఛాతుచక్ జిల్లాలోని ఓ ఎత్తైన భవనం కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు బలయ్యారు. మరో 30 మంది శిథిలాల కింద చిక్కుకు పోయారు. ఈ నేపథ్యంలోనే బ్యాంకాక్ టూరులో ఉన్న రామగుండం ఎమ్మెల్యే కుటుంబం తృటిలో తప్పించుకుంది. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ తన కుటుంబంతో కలిసి ప్రస్తుతం బ్యాంకాక్ టూరులో ఉన్నారు. మక్కన్ సింగ్ ఫ్యామిలీ తిరుగుతున్న ప్రదేశంలోనూ భూప్రకంపనలు సంభవించినట్లు తెలుస్తోంది. అదృష్టం కొద్దీ ప్రాణాలతో బయటపడ్డారు. అంతేకాదు.. భూప్రకంపలు వచ్చిన ప్రదేశాల్లో ఇండియాకు చెందిన వాళ్లు పెద్ద మొత్తంలో ఉన్నట్లు- సమాచారం. కాగా, శుక్రవారం మధ్యాహ్నం సమయంలో మయన్మార్లో వరుసగా రెండు భూకంపాలు వచ్చాయి. రెక్టార్ స్కేల్‌పై ఆ భూకంపాల తీవ్రత 7.7, 6.4గా నమోదైంది. మయన్మార్‌లో వచ్చిన భారీ భూకంపాల ప్రభావం బ్యాంకాక్‌తో పాటు భారత్, బంగ్లాదేశ్, చైనాలపై కూడా పడింది. మూడు దేశాల్లోనే పలు చోట్ల భూప్రకంపనలు సంభవించాయి. ప్రస్తుతం భూకంపాలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జనం రోడ్ల మీద భయంతో అరుస్తూ పరుగులు పెడుతున్న దృశ్యాలు కలవరపెడుతున్నాయి.



## మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

మొదటిపేజీ తరువాయి..

కోటిన్నర రూపాయల నష్టం వస్తోందని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు ఇప్పటికీ వడ్డీలు చెల్లించలేకపోతున్నామని ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం వేయొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సుముఖంగా లేదని తెలుస్తోంది. నగరంలో మొదటిదశ ప్రాజెక్టును ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీపీపీ)లో 2012లో రూ.14,132 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి 2017 నవంబరులో పూర్తిచేశారు. మూడు కారిడార్ల పరిధిలో ప్రయాణించే వారి సంఖ్య రోజూ 5.10 లక్షలకు చేరింది. కరోనాకు ముందు రోజుకు రూ.80 లక్షలకు పైగా ఎల్ అండ్ టీ ఆదాయం సమకూర్చుకుంది. అయితే, 2020లో కరోనా లాక్‌డౌన్‌తో మెట్రో కుదేలైంది. 2022 నుంచి క్రమంగా కోలుకున్నా నష్టాల ఊబి నుంచి బయటపడలేదని చెబుతోంది. మెట్రో నిర్వహణలో రోజుకు సుమారు రూ.కోటిన్నర వరకు నష్టం వస్తున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు తరచూ చెబుతున్నారు. ఆశించినవిధంగా ప్రయాణికుల సంఖ్య రోజుకు 6 లక్షలకు పెరగకపోవడం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో నష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. టికెట్ రేట్ల సవరణ విషయంపై హెచ్‌ఎంఆర్ సంస్థ, అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబరులో కమిటీని నియమించింది. ఆ కమిటీ ప్రజాభిప్రాయాన్ని సేకరించి నివేదిక సమర్పించింది. అదే సమయంలో 2023 జనవరి నుంచి రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం రావడంతో టికెట్ చార్జీల విషయం మరుగునపడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు హెచ్‌ఎంఆర్, ఎల్‌అండ్‌టీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మెట్రోకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా తగ్గిందని, కనీసం టికెట్ చార్జీలు పెంచుకునే అవకాశం కల్పిస్తే కొంతైనా నష్టాలను పూడ్చుకుంటామని ఎల్‌అండ్‌టీ కోరుతోంది. అయితే మెట్రో రెండో దశ నిర్మాణంపై దృష్టి సారించిన సర్కారు ఇప్పుడు కేంద్రానికి ఈ విషయం తెలియజేస్తే... అసలు లక్ష్యం దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాకుండా కాలుష్యరహితంగా నడిచే మెట్రో రైళ్లలో టికెట్ ధరలు అందుబాటులో ఉండాలని, పెంచితే ప్రయాణికుల సంఖ్య పడిపోతుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది.

## బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

## జస్టిస్ వర్మపై ఎఫ్‌ఐఆర్ నమోదుకు నో

### పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,మార్చి28(సాక్ష్యం): జస్టిస్ వర్మపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యహహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ- విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్‌ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.



## ఎస్ఎల్‌బిసి వద్ద కొనసాగుతున్న సహాయకచర్యలు

**మొదటిపేజీ తరువాయి..**

అభినందిస్తూ, రెట్టింపు వేగంతో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారీ కేడింగ్ చేసినట్లు–, జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యవేక్షణ జరుపుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు–, తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న స్టీల్‌ను తొలగిస్తూ, ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు– వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో –ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు, సహాయక బృందాలు పూర్తిస్థాయిలో చర్యలు వేగవంతం చేస్తున్నాయన్నారు. ప్రమాద ప్రదేశం సమీపంలో ఉన్న పెద్దపెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, టీ–బీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్‌తో కట్ చేస్తూ వాటి భాగాలను లోకో –ట్రైన్ ద్వారా బయటకు తీసుకువస్తున్నట్లు– తెలిపారు. తవ్వకాల ద్వారా తీస్తున్న మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు–, ప్రమాద ప్రదేశ సమీపం వరకు కన్వేయర్ బెల్ట్‌ను



పొడిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి కిరణ్ కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, జీఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, హైడ్రా అధికారి యజ్ఞ నారాయణ, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటిల స్థాపన గొప్ప ముందడుగు

### ఆర్థిక సంస్కరణలు భారత్‌ను నిలబెట్టాయి
### మరో 40 ఏళ్ల వరకు మనకు జనాభా సమస్య లేదు
### మద్రాస్ ఐఐటి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

చెన్నై,మార్చి28 : ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని చంద్రబాబు తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందని అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని,ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగింది అని చెప్పారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందన్నారు. అందుకే దేశానికి మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదు అని సిఎం చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెన్నైలో పర్యటిస్తున్నారు. శుక్రవారం మద్రాసు ఐఐటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్–2025'లో పాల్గన్న ముఖ్యమంత్రి ... ఐఐటీ విద్యార్థులతో మాట్లాడారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో మనది పదో ఆర్థిక వ్యవస్థ అని, ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందని చెప్పారు. భారత్‌కు ఉన్న గొప్పవరం జనాభా అని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. మనమంతా కలిసి చేస్తే త్వరలోనే ప్రపంచంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని, మన దేశానికి మరో 40 ఏళ్ల వరకూ ఆ సమస్య లేదు అని చంద్రబాబు ప్రసంగించారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని ప్రశంసించారు. ఇక్కడి



స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతున్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 35–40 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారనీ, ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారని విమర్శించారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌ను మొదట కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సంబంధం లేదని చెప్పారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానన్నారు. 45 నిమిషాలు తనతో మాట్లాడారని తెలిపారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ నెలకొల్పాలని కోరానన్నారు. ఇప్పుడు అదే సంస్థకు సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని సిఎం తెలిపారు. ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అంతా భారతీయులదేనని చెప్పారు. మరోవైపు సీఎం చంద్రబాబుకు మద్రాస్ ఐఐటీ–విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఆయన ప్రస్తావన వచ్చినప్పుడల్లా కేరింతలు, చప్పట్లతో ప్రాంగణం మార్మోగింది.

## తరుణ్ రెడ్డిని సన్మానించిన రెడ్డి సంక్షేమ సమాఖ్య

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 28, (సాక్ష్యం న్యూస్): పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సూరం తరుణ్ రెడ్డిని మణుగూరు లోని రెడ్డి సంక్షేమ సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో




పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యాక్రమం లో రెడ్డి సంక్షేమ సమాఖ్య చక్రటరీ ఆలేటి అశోక్ రెడ్డి, ట్రెజరర్ గాయం అవినాష్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి, గణేష్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి (రైస్ మిల్),బద్దం శ్రీనివాస రెడ్డి, సురేందర్ రెడ్డి,రాంరెడ్డి, గ్యాస్ కొండా రెడ్డి, రాఘవ రెడ్డి, ఉడుముల తిరుపతి రెడ్డి, దేవిరెడ్డి ఆదిరెడ్డి,కోట రాము, ఆదినారాయణ రెడ్డి, రెడ్డెమ్ శంకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,మౌనిక బేకరీ రవీందర్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,తదితరులు, పాల్గొన్నారు.

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

### వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్

న్యూఢిల్లీ,మార్చి28(సాక్ష్యం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3–4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు– భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4–6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు– భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు– విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 – 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు–బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

### వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు

న్యూఢిల్లీ,మార్చి28(సాక్ష్యం): కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు– ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్



యూనివర్సిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.

# భావస్వేచ్ఛను గౌరవించాలి

**మొదటిపేజీ తరువాయి..**

తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాద్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ– వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు.కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

### అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్
### పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి
### ఎమ్మెల్సీ కవిత విమర్శలు

హైదరాబాద్, మార్చి28(సాక్ష్యం): కాంగ్రెస్ పాలనలో ప్రజలు అశాంతిగా ఉన్నారని, ఈ పాలన ఎప్పుడు



ఆగిపోతుందోనని ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు. రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై తాము చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. ప్రకటించిన విధంగా సీఎం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసేవరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు. 'నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?' అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. మహాకుంభమేళా తరహాలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఇరవై ఐదు వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కవిత పిలుపునిచ్చారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ప్రజల గొంతుకగా వ్యవహరించిందని అన్నారు.

సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని, అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని కవిత చెప్పారు. ఈ మండలి సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని తెలిపారు. ఆ బిల్లుల ఆమోదానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుష పదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యంగా మాట్లాడారని, ఆ వ్యాఖ్యలు ఆయన చరిత్రలో మరకగా ఉండిపోతాయని అన్నారు.

## రైతులపై దమనకాండ దారుణం

### ఆందోళనలో నష్పోయిన రైతులను ఆదుకోవాలి
### కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేత సర్వన్ సింగ్ పాంధర్

పటియాలా,మార్చి28(సాక్ష్యం): రైతుల నిరసనల్లో జరిగిన నష్టానికి రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీకి చెందిన రైతు నేత సర్వన్ సింగ్ పాంధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులపట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నదని పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతుల డిమాండ్లను పరిష్కరించకపోగా.. నిరసనలు చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న సిఎం భగవంత్‌మాన్, ఆప్ ప్రభుత్వంపైనా ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేడు ఆయన ముక్త్‌సర్ సాహిబ్ జైలు నుండి విడుదలయ్యాడు. రైతుల ఉద్యమాన్ని అణిచివేస్తున్న ఆప్ ప్రభుత్వ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన జైలు నుంచి విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళలను అణచివేస్తోంది. దీనికి వ్యతిరేకమని రైతుల నిరసనలకు మద్దతిస్తామని ఆప్, సిఎం భగవంత్ మాన్ చెబుతున్నారు. కానీ పంజాబ్‌లో వాస్తవానికి జరుగుతున్నదేంటి? ఆప్ ప్రభుత్వం కూడా రైతు ఉద్యమాన్ని అణచివేస్తోంది. వారి న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనలు చేస్తున్న రైతులపై పంజాబ్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుంటు–ంది? ప్రభుత్వ చర్యల వల్ల మా –టె–ంట్లు–, ట్రాక్టర్లు మొదలైన వాటికి నష్టం వాటిల్లింది. వీటికి నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. మా డిమాండ్లు నెరవేరే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది' అని ఆయన అన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

**మొదటిపేజీ తరువాయి..**

కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్‌దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్‌పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు. మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు. కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు– పూర్తి చేశామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ 25 వసంతాల పండుగను వరంగల్‌లో జరపడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వసతులు అందించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఈ సభ కోసం విశాల స్థలాన్ని కేటాయించామని, సభ నిర్వహణ కోసం రైతులు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు–చేసుకుంటాయని నేతలు అభిప్రాయపడ్డారు.



# సంగారెడ్డి జిల్లాలో విషాద ఘటనలు

### అనుమానాస్పద స్థితిలో ముగ్గురు చిన్నారుల మృతి
### మరో ఘటనలో బావిలో పడి ఇద్దరు కార్మికుల దుర్మరణం

సంగారెడ్డి,మార్చి28(సాక్ష్యం): సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులు అనుమానాస్పద రీతిలో మృతిచెందారు. అలాగే ఇద్దరు వలసకార్మికులు అనుమానాస్పద స్థితిలో బావిలో పడి చనిపోయారు. ఈ సంఘటన కోహీర్ మండలం పైడిగుమ్మల్ లో విషాదం చోటు చేసుకుంది. ఇకపోతే పిల్లల మృతి ఘటనలో వారి తల్లి రజిత తీవ్రమైన కడుపునొప్పితో స్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. అనుమానాస్పదంగా ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో స్థానికులు కంటతడిపెట్టారు.

స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. అమీన్‌పూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో చెన్నయ్య, ఆయన భార్య రజిత తమ ముగ్గురు పిల్లలు సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)తో కలిసి నివాసముంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే భోజనం చేశారు. చెన్నయ్య అన్నం, పప్పు తిన్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు పెరుగన్నం తిన్నారు. భోజనం తర్వాత చెన్నయ్య ట్యాంకర్ నడిపేందుకు చందానగర్ వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వచ్చాడు. రజిత తలుపులు తెరవగా.. పిల్లలు నిద్రపోతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో స్థానికుల సహాయంతో చెన్నయ్య ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. ఆ తర్వాత పిల్లలను పరిశీలించగా.. అప్పటికే ముగ్గురూ మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెన్నయ్యది రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెదకపల్లి. ఉపాధి కోసం గత కొంతకాలంగా ఆయన అమీన్‌పూర్‌లో ఉంటున్నాడు. చిన్నారుల మృతిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పొట్టకూటి కోసం వచ్చిన ఇద్దరు వలస కార్మికులు బావిలో పడిపోయి చనిపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు మృతి చెందిన ఇద్దరు యూపీ, ఒడిశాకు చెందిన బైద్యనాథ్ భట్ (25), హరిసింగ్ మజ్ హీ(30)గా గుర్తించారు. పైడిగుమ్మల్ లో వెంచర్ పనులకు వచ్చి ఇద్దరు కార్మికులు మార్చి 10న అదృశ్యమైనట్లు చెప్పారు. మార్చి 13న కోహీర్ పోలీస్ స్టేషన్‌లో అదృశ్యంపై ఫిర్యాదు వచ్చినట్టు చెప్పారు.

## జై బాబు, జై భీమ్, జై సం విధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బొల్లారం మార్చ్ 28 (సాక్ష్యం న్యూస్)
ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచన మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ, మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజలకు నిర్వహిస్తున్న జై బాబు. జై భీమ్. జై సం విధాన్ కార్యక్రమంలో భాగంగా బొల్లారం



133 డివిజన్ బస్ స్టాప్ దగ్గర అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం. ఏ. ఫహీం. 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ బ్లాక్ అల్వాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, వి బ్లాక్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, కో కన్వీనర్. సి ఎల్ యాదగిరి, లక్ష్మి కాంత్ రెడ్డి, 133 డివిజన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, 133 డివిజన్ సెక్రెటరి శ్రీశైలం కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జై బాబు, జై భీమ్, జై సం విధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బొల్లారం మార్చ్ 28 (సాక్ష్యం న్యూస్)
ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచన మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ, మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజలకు నిర్వహిస్తున్న జై బాబు. జై భీమ్. జై సం విధాన్ కార్యక్రమంలో భాగంగా బొల్లారం



133 డివిజన్ బస్ స్టాప్ దగ్గర అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం. ఏ. ఫహీం. 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ బ్లాక్ అల్వాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, వి బ్లాక్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, కో కన్వీనర్. సి ఎల్ యాదగిరి, లక్ష్మి కాంత్ రెడ్డి, 133 డివిజన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, 133 డివిజన్ సెక్రెటరి శ్రీశైలం కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు

కంటోన్మెంట్ మార్చ్ 28 (సాక్ష్యం న్యూస్)
కాంగ్రెస్ యువ నాయకుడు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కుమారుడు ఎస్. ముకుల్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వార్డ్ 2, బాలంరాయి లోని పేద ముస్లింలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది రంజాన్ నెలలో ఎమ్మెల్యే పేద ముస్లింలకు



సరుకులు పంపిణీ చేయడం ఆనవాయితీ. అయితే ఈ ఏడాది అసెంబ్లీ సమావేశాలు, పలు ఇతర కార్యక్రమాలలో ఎమ్మెల్యే బిజిగా ఉండటంతో ఈ ఏడాది ఆయన కుమారుడు బస్తీలలో సరుకులు పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో యువనాయకుడు ముకుల్ బస్తీల వారితో మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. తమ కాలనీ కి వచ్చి తమ కష్టసుఖాలు తెలుసుకోవడం, పండగ సందర్భంగా సరుకులు పంపిణీ చేయడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ.. తండ్రి లాగే కొడుకు కూడా మంచి మనసున్న వాడని, జీవితంలో ఎన్నో విజయ తీరాలకు చేరుకొవాలని ఆకాంక్షించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్

అల్వాల్ మార్చ్ 28 (సాక్ష్యం న్యూస్)
అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ లోని రాజీవ్ గాంధీ నగర్, ఇందిరానగర్ కాలనీలలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో 135 డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, బస్తి వాసులు మోసీన్, రఫిక్, సాబీర్, ఇక్బాల్, జమిందర్, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కిషోర్ గౌడ్, జెడి నర్సింగ్, రాజేష్, ప్రభాకర్, జనార్ధన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# తెలంగాణ గడ్డమీద బహుజన రాజ్యం స్థాపిద్దాం

## డాక్టర్ సిహెచ్ భద్ర పిలుపు

సామాజిక తత్వవేత్త ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రముఖ పర్యావరణవేత్త బహుజన ఉద్యమకారుడు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యవర్గ సభ్యుడు బి.ఎస్.పి పార్టీ తెలంగాణ రాష్ట్రం సెంట్రల్ కోఆర్డినేటర్ గా నియమితులైన ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు దాగిల్ల దయానందరావు అభినందన సభల డాక్టర్ సిహెచ్ భద్ర గారు మరియు సంస్థ సలహాదారులు గ్రాండ్ మాస్టర్ గల్లా ప్రకాష్ గారు మాట్లాడుతూ ఈరోజు తెలుగు రాష్ట్రాలలో బహుజనవాదం ఒక అగ్నిపర్వతంలాగా బద్దలు కొడుతూ ముందుకు సాగుతుంది ఈ కీలక సమయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాల కోసం మాన్యశ్రీ కాన్షిరామ్ గారు ఈ దేశంలో ఎవరూ చేయలేనని త్యాగాలు చేసి బహుజన సమాజాన్ని తన కుటుంబం గా భావించి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని స్థాపించిన మహోన్నత నాయకుడు ఆశయాలతో మన బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జి కుమారి మాయావతి గారి ఆశయాలను గత 30 సంవత్సరాలుగా నిరంతరం పని చేస్తూ ఒకే పార్టీని ఒకే సిద్ధాంతాన్ని నమ్ముకొని దయానందరావు గారు ఉన్నారు. ఈరోజు చాలామంది డబ్బు కోసం పదవుల కోసం కులం కోసం మతం కోసం సిద్ధాంతాలు తుంగలో తొక్కి పుటకు వేషం రోజుకో పార్టీల తిరుగుతున్న ఈ తరుణంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో తెలుగు రాష్ట్రాలలో బహుజన రాజ్యం రావాలని ముఖ్యంగా బీసీలు ముఖ్యమంత్రి పీఠం ఆదేశించాలని బి.ఎస్.పి పార్టీ జెండా మోస్తూ పార్టీకి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత గొప్ప నాయకుడు దయానందరావు గారిని దయానందరావు అంబేద్కర్ గారి సిద్ధాంతాలను 100 100% పాటిస్తూ తన ఇద్దరు పిల్లలు చనిపోయిన కూడా పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం బహుజన రాజ్య స్థాపన కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్ని అవమానాలు ఎదురైనా జీవితంలో ఎన్నో త్యాగాలు చేసి ఒకటే జీవితం ఒకటే పార్టీ ఒకటే జెండా ఒకటే సిద్ధాంతం అది బహుజన రాజ్యం సిద్ధాంతమని నమ్మినవాడు ఏ ప్రలోభాలకు లొంగనివాడు ఇటువంటి గొప్ప నాయకున్ని సన్మానించుకోవడం అంటే యావత్ బహుజన సమాజాన్ని సన్మానించడమే ఈ సందర్భంగా భద్ర గారు వారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కోఆర్డినేటర్ గా నియమితులైన దయానందరావు మాట్లాడుతూ నేను ఎప్పుడూ పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ముందు తీసుకెళ్లడానికే పని చేస్తాను తప్ప నా వ్యక్తిగత ఎజెండా కోసం జెండా కోసం పని చేయను కులం మతం ప్రాంతంతో సంబంధం లేకుండా మహనీయుల ఆశయాల కోసం మహనీయుల సిద్ధాంతాల కోసం ఈ జీవితాన్ని అంకితం చేశాను ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో మునుపెన్నడూ లేని విధంగా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బహుజన రాజ్యాన్ని అగ్రవర్ణ పేదలకు దామాషా ప్రకారంగా టికెట్లు కేటాయిస్తాను వారి గెలుపు కోసం ఈ రోజు నుంచే ప్రయత్నం చేస్తాం కాన్సిరాం గారు చెప్పిన బాటలో బెహన్జి కుమారి మాయావతి గారి ఆశారు ముందు వాసులు నిలుపుతాను ఈరోజు ఈ దేశ సంపదని అగ్రవర్ణాల దోచుకుంటే పర్యావరణ కాలుష్యానికి బలైపోతుంది నా బహుజన కుటుంబం వారందరినీ మేల్కొల్పి గ్రీన్ విప్లవం నీల్ విప్లవం



స్థాపించాలని మహనీయుడు భరతమాత ముద్దుబిడ్డ మన బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షిరామ్ గారు ఎన్నో అద్భుతమైన ప్రయత్నాలు ప్రయోగాలు చేశారు ఆనాడు ఉన్నటువంటి నాయకుల స్వార్థానికి మన బహుజన రాజ్యం రాకుండా బలైపోయింది కానీ భవిష్యత్తులో దానిని తప్పకుండా సరిదిద్దుతాం ముఖ్యంగా భద్ర గార్లంటి బహుజన ఉద్యమకారులను కలుపుకొని తెలుగు రాష్ట్రాలలో ఒక ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటు చేస్తాం ముఖ్యంగా యువతను మహిళలను బీసీలను ఎస్సీలను ఎస్టీలను నెరవేర్చడానికి నా కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు పనిచేస్తానని మీ అందరి సాక్షిగా ప్రమాణం చేసి చెప్తున్నాను ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థలు నేను కార్యవర్గ సభ్యుడిగా ఉండడం భవిష్యత్తులో బహుజన రాజ్యాన్ని పర్యావరణ ఉద్యమాన్ని సమానంగా తీసుకుని వెళ్తానని బహుశా అంతా పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు చేయడం కోసం మంచి నీరు మంచి గాలి మంచి భూమి మంచి ఆహారం కోసం మంచి ఆరోగ్యం కోసం మన ప్రపంచ పర్యావరణ చేస్తున్న అన్ని కార్యక్రమాలలో నా బహుజన జాతి కలిసి పనిచేస్తుంది భవిష్యత్తులో యువత పెద్ద ఎత్తున బిఎస్పి లోకి రావాలి తెలంగాణ గడ్డమీద మన బహుజన రాజ్యాన్ని స్థాపిద్దామని ఈ సందర్భంగా మీ అందరికీ పిలుపునిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొని దయానందరావు గారిని అభినందించారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్తలు నిఖిల్ రిజ్వాన్ శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టు లక్ష్మీనారాయణ రాజేష్ ప్రశాంత్ పాల్గొన్నారు

# నవభారత నిర్మాణం యువతరం ద్వారానే సాధ్యం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాలు రెండు మూడు మరియు




నాలుగు ఆధ్వర్యంలో నేటి నుండి ఏప్రిల్ మూడవ తారీకు వరకు కలబగుర్ చింతలపల్లి అంగడిపేట్ దత్తత గ్రామాలలో ప్రత్యేక శీతాకాల శిబిరాలను నిర్వహించడం జరుగుతున్నదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ మరియు కన్హశాంతి వనము హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ ట్రైనర్ ఎస్.కె. కంరుద్దీన్ మాట్లాడుతూ మనము జీవితములో ఎవరిపైన ఆధారపడరాదని ఎవరినీ చేయి చాచరాదని మనకు మనమే స్వతంత్రంగా బతకడం నేర్చుకోవాలని మనను ఎవరు ఆదుకోరని మనకు మనమే స్వసక్తితో ఎదగాలని తెలిపినారు వ్యక్తి ద్వారా మన మూర్తిమత్వ లక్షణాలు పెరగడమే కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశం కలుగుతుందనిమనలో సామాజిక అవగాహన పెంపొందడానికి ఎన్ఎస్ఎస్ తోడ్పడుతుందని, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో గ్రామీణ ప్రజల లో వివిధ అంశాలపై అవగాహన కల్పించి వారిని సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యం చేసే బాధ్యత మనదే అని తెలిపినారు.
విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ణయించుకొని దాని కొరకు శ్రమిస్తే ఆ లక్ష్యము సులభంగా సాధ్యమవుతుందని, యువత ప్రతి సమస్యను బ్యాలెన్స్గా ఎదుర్కోవాలని ఎన్ని సమస్యలు వచ్చిన అధైర్య పడకుండా వాటిని ఎదుర్కొంటూ ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యసాధన జరుగుతుందని మూర్తిమత్వ వికాసములోమనలో నైతిక విలువలు సామాజిక విలువలు పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ దోహదపడుతుందని ఎన్ఎస్ఎస్ తెలిపినారు. యువత అనుకుంటే దేనినైనా సాధించవచ్చు అని సామాజిక సమానత్వము, దేశ ఆర్థిక అభివృద్ధి యువత ద్వారానే సాధ్యమవుతుందనిదేశ సామాజిక నిర్మాణంలో యువత భాగస్వామ్యము ప్రస్తుత పరిస్థితులలో తప్పనిసరి అని తెలిపినారు.
ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలలో పాల్గొనడం ద్వారా వివిధ సామాజిక, ఆర్థిక సమస్యలను మనం అర్థం చేసుకోవడమే కాకుండా సామాజిక రుగ్మతలపై ప్రజలలో అవగాహన కల్పించే అవకాశం మనకు కలుగుతుందని దాని ద్వారా సామాజిక నిర్మాణం సక్రమంగా జరగడమే కాకుండా మన మూర్తి మత్వా వికాసము పెరగడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు. అనంతరము విద్యార్థులకి యోగా మరియు మెడిటేషన్ అవసరము ఏ విధంగా ఉందో తెలుపుతూ వ్యక్తి ప్రశాంతంగా ఆత్మనిగ్రహముతో బతకడానికి మెడిటేషన్ ఎంతో తోడ్పడుతుందని ఈ మెడిటేషన్ అనేది ఎన్ ఎస్ ఎస్ లో ఒక అంతర్భాగంగా ఉంటుందని ఎన్ఎస్ఎస్ ద్వారా అనేక రకాలైన సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే బాధ్యత మనకు కలగడం మన అదృష్టంగా భావించాలని తెలిపినారు. కావున విద్యార్థులు ఈ ఏడు రోజులు జరిగే శీతాకాల శిబిరాలలో వివిధ అంశాలపై గ్రామీణ ప్రజలలో అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాల్సి ఉందని తెలిపినారు వాటితో పాటు గ్రామీణ ప్రాంతంలో స్వచ్ఛ పరిసరాలు, ప్లాస్టిక్ ఉపయోగం వల్ల వచ్చే అనర్థాలు సామాజిక రుగ్మతలైన బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ మద్యపానము ధూమపానము వంటి వాటిపై అవగాహన కల్పించాలని తెలిపినారు.
ఈ కార్యక్రమంలోని హార్ట్ ఫుల్ నెస్ సంస్థ నిర్వహణ కమిటీ సభ్యులైన ప్రభంజన్ పెంచల్ రెడ్డి ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమారడాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వాణి ఐ క్యూ ఏ సి కన్వీనర్ డాక్టర్ మల్లిక, ఇతర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు



# కంటోన్మెంట్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన బస్తీ వాసులు

కంటోన్మెంట్ మార్చ్ 28 (సాక్ష్యం న్యూస్)
కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని సివిల్ ఏవియేషన్, డిఫెన్స్ లాండ్స్ లో నివాసం ఉంటున్న వివిధ బస్తీల ప్రజలు ఎమ్మెల్యే శ్రీగణేష్ తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వ దృష్టికి తెచ్చినందుకు కృతజ్ఞతగా పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఘనంగా సన్మానించారు.
కంటోన్మెంట్ ప్రాంతంలోని సివిల్ ఏవియేషన్, డిఫెన్స్ లాండ్స్ లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్నా తమ సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని, తమ సొంత ఇంటి కల నెరవేర్చాలని, తమకు మౌలిక వసతులు కల్పించాలని, కనీసం టాయ్లెట్లు ఏర్పాటు చేసి గౌరవంగా బతికే అవకాశం కల్పించాలని ఎన్నో ఏళ్లుగా ఎంతో మంది నాయకులకు మొర పెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదని అన్నారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తమ సమస్యలను పట్టించుకోవడమే కాకుండా అసెంబ్లీలో తమ సమస్యలను లేవనెత్తి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారని, ఎమ్మెల్యే అవకముందు నుంచి కూడా తమ సమస్యల మీద పోరాడుతున్నారని మహిళలు ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మెంట్ లోని సివిల్ ఏవియేషన్, డిఫెన్స్ లాండ్ లను కేంద్ర



ప్రభుత్వంతో బదలాయించుకొని అక్కడ నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, ఆప్రక్రియ ఆలస్యమైన నేపథ్యం లో అక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు కనీస మౌలిక సదుపాయలు కల్పించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ అసెంబ్లీలో ప్రభుత్వానికి విజప్తి చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యే ను చేయడం వల్లనే వారి తరపున పోరాడగలుగుతున్నానని సమస్యల పరిష్కారం దిశగా పనిచేయడమే తన లక్ష్యం అన్నారు. ప్రజల తరపున మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పేదలకు ఏ సమస్య ఉన్నా తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని సమస్యలను పరిష్కరించడం తన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ లోని వివిధ వార్డులకు చెందినవారు, బస్తీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవలో అగ్ర ప్రధాన చింతోజు భాస్కర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 28,
అతని జీవితం... ఒక స్ఫూర్తి దాయకం... సామాజిక రంగ సేవకు అతను కేరాఫ్ పదిమందికి సేవ చేసేందుకు నడుం బిగించి , పాతికేళ్లకు పైగా సామాజిక సేవా రంగంలో విశేష సేవలు అందిస్తూ, వ్యవసాయ క్షేత్రాలు, వాటర్ షెడ్ ప్రాంతాలను స్వయంగా చూసిన భాస్కర్ .. సిరిసిల్ల ప్రాంత రైతన్నలు కూడా తన పాత్రను పోషిస్తున్నారు. వివిధ సందర్భాల్లో గ్రామాల్లో, విద్యాసంస్థల్లో న్యాయ విజ్ఞాన సదస్సుల





అడ్రస్...అజాత శత్రువుగా అతను అందరి వాడు, ప్రార్థించే పెదవుల కన్నా, చేయూత నిచ్చే చేతులు గొప్ప వన్న నానుడికి... చింతోజు భాస్కర్ ఒక సజీవ సాక్ష్యం. పాల బుగ్గల పసిప్రాయం నుంచే పేదరికాన్ని చవిచూసిన భాస్కర్, మోటార్ మెకానిక్ గా పాస తిప్పిన చేతులతో, వ్యవసాయ ఇతర మోటార్లను అమ్మే అతి పెద్ద డీలర్ గా ఎదిగి పేదరికాన్ని జయించాడు. కఠిన జీవితపు పాఠాలతో అవిశ్రాంత బాటసారిలా ముందుకు సాగుతున్నాడు.నేటి యువతకు ఒక స్ఫూర్తిగా నిలుస్తున్నాడు, స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వందలాది కార్యక్రమాలు నిర్వహిస్తూ, %-%సేవకు %-%పర్యాయ పదం లా నిలిచాడు.దేశంలోనే సామాజిక సేవలో ఆదర్శ ప్రాయుడైన, అన్నా హజారే ను స్ఫూర్తిగా తీసుకొని,ఆయన స్వస్థలమైన మహారాష్ట్ర లోని రాలే గాంవ్ సిద్ధిలో కున్న వ్యక్తిగత అనుభవంతో ఏ మోటార్ తీసుకోవాలి? తద్వారా తమ కున్న పొలాలకు ఎలా లబ్ధి పొందవచ్చు , విద్యుత్ ఆదా ఏ మేర తగ్గించవచ్చు వంటి అంశాలపై అవగాహన కలిగిస్తూ రైతులందరికీ..... ఆత్మీయ భాస్కరుడిగా ఇక్కడ రికార్డుకు ఎక్కారు. ఇక గత దశాబ్ద కాలానికి పైగా స్థానిక కోర్టుల్లో లోక్ అదాలత్ సభ్యునిగా కొనసాగుతూ న్యాయ సేవలను అందించడంలో తనదైన నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆధ్యాత్మిక రంగంలో సైతం చింతోజు భాస్కర్ తనదైన ముద్ర వేసుకున్నారు.ముఖ్యంగా వేములవాడ రాజన్న క్షేత్రంలో ప్రతి శివరాత్రి రోజు 10 వేల మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు అందించడం, మామిడిపల్లి రాముల వారి ఆలయంలో సైతం ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చింతోజు భాస్కర్ లో ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే..... సిరిసిల్ల ప్రాంతంలో ఉన్న ప్రతి వైద్యుడు అతనితో సన్నిహితంగా ఉండే ఆత్మీయునిలా భావిస్తారు. అందుకే ,%-%సా%, తానా వంటి వైద్య అసోసియేషన్ లకు ప్రధాన సలహాదారునిగా, %జాతీ% గా వ్యవహరిస్తూ వారి ప్రతి కార్యక్రమాన్ని తన భుజ స్కందాలపై వేసుకొని



విజయవంతం చేస్తారు. పేదవారు ఎవరైనా వైద్య సహాయం కావాలని వస్తే, తనకు వీలైన మేర లో డాక్టర్లను సంప్రదించి సహాయాన్ని కోరడం ద్వారా వందలాది మందికి మేలు చేసిన వ్యక్తిగా భాస్కర్ సిరిసిల్లలో గుర్తింపు పొందారు. ఇలా బహుముఖ రంగాలలో విస్తృత సేవలు అందించడం ద్వారా ప్రత్యేక ముద్ర వేసుకున్న చింతోజు భాస్కర్ తన సేవలకు గుర్తింపుగా డజన్ల కొద్ది అవార్డులు అందుకున్నారు.

## ముస్లిం మైనార్టీలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ: మార్చ్ 28 (సాక్ష్యం)
దేవరకొండ పట్టణ పరిధిలోని ఈద్గా మరియు మక్కా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల (తోఫా) పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం మైనార్టీలకు నిత్యావసర సరుకు పంపిణీ చేసి,ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులు నిష్ఠతో కఠిన ఉపవాసాన్ని ఆచరిస్తారని పేర్కొన్నారు. ఈ రంజాన్ మాసం సమాజంలో సామరస్యాన్ని, సంతోషాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,డాక్టర్ వెణుధర్,మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ,పట్టణ మాజీ సర్పంచ్ పున్న



వేంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజ్జిమొద్దీన్,కార్యదర్శి ఇలియాజ్ పటేల్,ఉపాధ్యక్షులు ఖదీర్, యండి సబీర్, ఎలియాజ్ బాబా,%ఖా% బురాహోద్దీన్, మైనార్టీ నాయకులు ఖాజా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దస్తగిరి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్,మొయిన్ ,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాస ఇఫ్తార్ విందులు పుణ్య కార్యాలు

కోదాడ మార్చి 28 ( సాక్ష్యం)
పవిత్ర రంజాన్ మాసం లో ఉప వాస దీక్ష కులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం పుణ్య కార్యం అని మాజీ సర్పంచ్ ఎర్నేని



వెంకటరత్నం కుసుమ బాబు అన్నారు.కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కాలేజీ ఎదురుగా 26 వార్డు మైనార్టీ నాయకులు షేక్ ఖాజా మొయినుద్దీన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐక్యతకు సోదర భావానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. ఉపవాస దీక్షకుల దీవెనలు ప్రజలందరికీ ఉంటాయన్నారు. దానధర్మాలకు రంజాన్ మాసం ప్రతీక అన్నారు. పవిత్ర రంజాన్ మాసం ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో . నెమ్మది దేవమని ప్రకాష్ బాబు, వంది తిరపతయ్య, భాస్కరరావు, లైటింగ్ ప్రసాద్, కలకొండ వెంకటేశ్వర్లు, వేమూరి విద్యాసాగర్, సోమపొంగు జమీర్. ఎలక్ట్రిషన్ కార్యదర్శి అబ్బుల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్

ఇఫ్తార్ విందులో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనేత సూర్య

ములుగు ప్రతినిధి మార్చి 28(సాక్ష్యం న్యూస్)
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %ఏ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు మంగపేట మండల కేంద్రం లో మసీదు నందు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ



అభివృద్ధి %ఏ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ %ఏ% యువ నాయకుడు శ్రీ కుంజా సూర్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్, లేదా రామాదాన్ ఇస్లామీయ చంద్రమాన పంచాంగం నెల పవిత్ర దైవగ్రంథం ఖురాన్ అవతరించింది రమధాన్ మాసంలోని రమదాన్ పండుగకు మరో పేరు ఈద్ ఉల్ ఫితా ఈ నెలలో ముస్లిం భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు పితాజాత్ దానధర్మాలు చేస్తూ ఉంటారు , అదేవిధంగా పండుగ అనేది ఏ మతానికి సంబంధించిది అయినా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రామదాన్ పండగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని వివరించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్,మైనార్టీ సోదరులు,జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం :ఎమ్మెల్యే వేముల వీరేశం

### 21 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణా పనులకు శంకుస్థాపన

చిట్యాల మార్చి38(సాక్ష్యం):
గ్రామాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మండలంలోని వట్టిమర్తి గ్రామంలో పదకొండు లక్షల వ్యయంతో నిర్మించనున్న





కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు శుక్రవారం నాడు చిట్యాల సి.సి రోడ్డు నిర్మాణ పనులకు చిట్యాల మండలం నేరడ గ్రామ పంచాయతీ పరిధిలోని గోల్నేపల్లి గ్రామంలో పది లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో బీటీ, సీసీరోడ్ల నిర్మాణాలతో పాటు మంచినీటి సౌకర్యానికి అత్యధిక నిధులు కే టాయిస్తుందని పేర్కొన్నారు గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి,వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి,తహసీల్దారు కృష్ణ నాయక్,ఎంపీడీవో ఎన్సీ జయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,జడల చిన్న మల్లయ్య, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,వనమా వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ బుర్ర రవీందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్,వర్కల గాలిబ్,వెంకట్ రెడ్డి,నర్రా వేణు,రాజు,పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి,వట్టిమర్తి సెక్రటరీ పరమేష్,నేరడ సెక్రెటరీ వెంకటేశ్వర్లు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కోటి రూపాయలు పైనే విలువైన గంజాయి దహనం

మహబూబాబాద్ జిల్లా. ప్రతినిధి మార్చి 28 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు (1,28,29,400/-) విలువైన 513 కేజీ 176 గ్రాముల గంజాయిని మహబూబాబాద్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు. కాకతీయ మెడికిన్ ఏజెన్సీ, ఊర్యుగుట్ట, హన్మకొండలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మాదకద్రవ్యాల నిరోధక శాఖ







ఆదేశాలమేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యుల సమక్షంలో గంజాయి దహనం జరిగింది. జిల్లా వ్యాప్తంగా పోలీసులు గత కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుబడి 9 కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిల్లా మద్యకద్రవ్యాల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ. మహబూబాబాద్ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని ,యువతను డ్రగ్స్ మాయలోకి దూరనీయకుండా అవగాహన కార్యక్రమాలు, కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం అందిస్తే ఆ వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గండ్రతి మోహన్,టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గూడూరు సీఐ సూర్య ప్రకాష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్,మరిపెడ సీఐ రాజకుమార్, అధికారులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

చిట్యాల మార్చి 28(సాక్ష్యం):
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఏజెండాగా పనిచేస్తుందని నల్లగొండ డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు చిట్యాల మండలంలోని వెంబాయి చిన్నకాపర్తి సుంకెనపల్లి గ్రామాలలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్ల కు శంకుస్థాపన చేశారు
ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని సిసి రోడ్ల నిర్మాణ పనులతో గ్రామస్తులకు రాకపోకలలో ఇబ్బందులు తీరుతాయని అన్నారు ప్రభుత్వం రాబోయే రోజుల్లో గ్రామాలలో అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,ఎంపీడీవో ఎన్సీ జయలక్ష్మి,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,అద్దేల లింగారెడ్డి, అద్దెల నర్సిరెడ్డి,ఆవుల సుందర్ యాదవ్,సుంకెనపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యాకారి లింగస్వామి,కక్కిరేణి లింగయ్య,పంతంగి నాగచారి, ఆవుల చిన్న ఐలయ్య,ఆవుల సైదులు,ఐలయ్య,బద్రి,శివశంకర్, శంకరయ్య,కృష్ణ,మహేష్ ,బీరం రత్నారెడ్డి, మెట్టు నాగ శంకర్, గంధం రాజకుమార్,





ఎద్ద మల్లయ్య,రుద్రారం శంకరయ్య, గురుజ లింగస్వామి,వలిగొండ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి

- మున్సిపల్ తాజామాజీ వైస్ చైర్మన్ దారం శంకర్.


నారాయణఖేడ్ మార్చ్ 28( సాక్ష్యం న్యూస్ ):
నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్ సౌత్ మార్ట్ బట్టల షాపు సమీపంలో మురికి కాలువ కల్వర్టును, బైపాస్ రోడ్డులోని భారత్ గ్యాస్ పక్క కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం పనులను మున్సిపల్ తాజామాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం మున్సిపల్ తాజామాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ మాట్లాడుతూ నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజల ప్రధాన అవసరాలైన సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యే కృషి చేస్తానన్నారు. పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు.



## బాల్య దశ నుండి విద్యార్థులకు జీవన నైపుణ్యాలు నేర్పించాలి

అంజయ్య న్యాయవాది మరియు విశ్రాంత మండల విద్యాధికారి

సాక్షి%ఏ% న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలుగు మరియు గణితం న్యాయవాది మరియు విశ్రాంత మండల విద్యాధికారి డి.అంజయ్య విద్యార్థులకు బోధన చేశారు విద్యార్థులకు బాల్య నుండి జీవన నైపుణ్యాలు లైఫ్ స్కిల్స్ అలవాటు చేసి విద్యార్థుల ఆచరించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన తెలిపారు తల్లిదండ్రులు చిన్న కుటుంబాలతో సమయం లేకుండా గడుపుతున్నారు విద్యార్థులకు నైతిక విలువలు మరియు జీవన నైపుణ్యాలు నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులు



తీసుకోవాలి ఈరోజు పెద్దాపూర్ ప్రాథమిక



పాఠశాలలో తెలుగు మరియు గణితం విషయాల్లో విద్యార్థులు చాలా మెరుగుగా ఉన్నారు. వీటికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయులనుఉపాధ్యాయులను డి అంజయ్య అభినందించారు సమయం లభించినప్పుడల్లా విద్యార్థులతో కొంత సమయం కేటాయించి వారి భవిష్యత్తు కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులతో గడిపిన సమయం చాలా ఆనందంగాసంతోషంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి నాయక్ ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి సుజాత ప్రసన్న సిబ్బ్ది రాజేష్ పాల్గొన్నారు.

## లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అన్నదానం

ఉమ్మడి వరంగల్హోజిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలోహోహైదరాబాద్ ప్రాంతానికి చెందిన " శ్రావణి - మహేందర్ " దంపతుల సహకారంతో వరంగల్ ఆటోనగర్ నందుహో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాలహో చిన్నారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.హోఈ



కార్యక్రమంలో శ్రావణి - మహేందర్, ప్రవళిక, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెక్సిస్ టెక్నోస్కూల్ రెండవ వార్షికోత్సవం

### మంత్రముగ్ధులను చేసిన చిన్నారులవేషధారణ

నారాయణఖేడ్ మార్చి 28 (సాక్ష్యం న్యూస్ )
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల కేంద్రంలోని నెక్సెస్ టెక్నో పాఠశాల రెండవ వార్షికోత్సవాన్ని గురువారం స్కూల్ ఆవరణంలో చదువుల తల్లి సరస్వతి మాత ప్రతిమాను పూజించి దీపారాధనతో చిన్నారుల నృత్య నాట్య ప్రదర్శనతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం మాట్లాడుతూ ప్రస్తుతం జీవిస్తున్న



ఈ ప్రపంచంలో అన్నిటికీ మూలం మూలాధారం, చదువే అని అన్నారు. చదువుకునే పిల్లలు నేటి సమాజంలో స్మార్ట్ ఫోన్ వాడకుండా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యను అభ్యసించే విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని అన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ, సర్వసభ్య సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రథమంగా తల్లి దైవంగా, ద్వితీయంగా తండ్రి దైవంగా,తృతీయంగా విద్యాబుద్ధులను బోధించే పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే దైవమని అన్నారు. పాఠశాలలో బోధించిన బోధనలను శ్రద్ధ బుద్ధులతో అభ్యసించినట్లయితే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఉంటాయని అన్నారు. చదువుతోనే సర్వసభ్య సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు, ఉన్నతమైన పదవులను, ఉన్నతమైన ఉద్యోగాలను,పొంది ఉన్నతంగా బ్రతికే అవకాశం ఉంటుందని అన్నారు.పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి వీక్షించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి చిన్నారుల నృత్య నాట్య ప్రదర్శనలతో, వేషధారణతో మంత్రముగ్ధులను చేశారు.ఈ కార్యక్రమంలో , విద్యార్థుల సంరక్షకులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

ములుగు ప్రతినిధి మార్చి 28 (సాక్ష్యం న్యూస్)
మహిళలు పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ



ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష తెలిపారు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఐఏఎస్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా దివ్యా%శీ%గులకు ఏటూరునాగరం నందు గల గిరిజన భవనము నండి గతము లో అలింకో వారిచే గుర్తించబడిన దివ్యా%శీ%గులు పస్రా, ఏటూరు నాగరం, కన్నాయిగూడెం వ ం ం డ లా ల దివ్యా%శీ%గులకు సహాయ ఉపకారణములు పంపిణీ కార్యక్రమము నిర్వహించడము జరుగును. కావున గతము లో నిర్వహించిన స్క్రీనింగ్ క్యాంపు నందు పాల్గొన్న అర్హులైన దివ్యా%శీ%గులకు మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా పంపిణీ చేయబడును.కావున తప్పక హాజరు అయ్యి మీ యొక్క సహాయ ఉపకారణం తీసుకోవాలిని కోరారు

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి కేటాయించాలి

### టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట మార్చి28 ( సాక్ష్యం న్యూస్ ) :
తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. ఈసందర్భంగా శుక్రవారం టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నో వ్యయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబద్ధత క్రమశిక్షణ కమిట్మెంట్ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా దొంతి గుర్తింపు పొందాడన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించితే కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని గుర్తు చేశారు. 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి కి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపు జీలానిలుగా మారి టిఆర్ఎస్ పార్టీలో కి పిరాయింపులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు. 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి అని అన్నారు. 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్






కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్హోజిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు. 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరిగరాశాడన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ వీడకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం చేకూరుతుందనే నమ్మకాన్ని కల్పించడంతో పాటు పార్టీని నమ్ముకుని దశాబ్ద కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, పున్నం రాజు, భూక్య గణేష్, కొత్తగట్టు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట మార్చి 28 ( సాక్ష్యం న్యూస్ ) :
ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎం ఎస్ పి, డి బి ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నర్సంపేట పాత తహసిల్దార్ కార్యాలయం వద్ద గుడిసెవాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజు చేరుకుంది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్హోమాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో నిలువ నీడలేని వందలాదిమంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పరచుకొని అనేక సంవత్సరాలు గడుస్తున్నా కరెంటు మంచినీళ్లు రోడ్లు డ్రైనేజీ తదితర తదితర సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయమన్నారు. గత ఎన్నికల సందర్భంగా పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న ఆచరణకు నోచుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మరోవైపు ప్రభుత్వ భూములను కబ్జా చేసి తమ ఇష్టానుసారంగా క్రయవిక్రయాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అండగా నిలవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ భూములు రక్షించి పేదల స్వాధీనంలోని ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకపోతే పేదల పోరాటాలు రాజకీయాలకతీతంగా ఉధృతం అవుతాయని తెలిపారు. పట్టణ శివారులో గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన అంబేద్కర్ నగర్ కాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా





శిబిరానికి ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్ ప్రజా దండోరా వ్యవస్థాపకులు అందే రవి మాదిగ నాయకత్వం వహించగా ఈ దీక్షలలో పేదలు జిల్లా కలెక్టర్ శారదా దేవి ఫోటోతో కూడిన ప్లే కార్డ్స్ ప్రదర్శించడం ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి దీక్షలో కూర్చున్న ప్రతినిధులు మాలతి లత రవి విమల విజయ సమ్మక్క సరస్వతి సుధారాణి స్వరూప నిర్మల వనజ రామకృష్ణ నాగలక్ష్మి రాజు రాజమణి చక్రపాణి వేణు సుధాకర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ 42 శాతం రిజర్వేషన్ ను చట్టం చేయాలి

### బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్

నర్సంపేట మార్చి 28 ( సాక్ష్యం న్యూస్ ) :
బీసీహో42 శాతం రిజర్వేషన్ ను కేంద్ర



ప్రభుత్వం చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్చాలని మహాత్మా జోతి బా పూలె నేషనల్ అవార్డు గ్రహీతహోబీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ అన్నారు. నర్సంపేటహోపట్టణంలోహోనర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ వంగ రవి యాదవ్ అధ్యక్షతనహోశుక్రవారంహోబీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల చర్చ వేదిక జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగాహోహాజరైన బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ హజరైహోమాట్లాడుతూ విద్య ఉద్యోగహోస్థానిక సంస్థల రాజకీయాల్లో 42 శాతం బీసీ రేజర్వేషన్ల పెంపు బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన నేపథ్యంలోహో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.హోఅదేవిధంగా బిల్లు పెట్టడం ఎంత ముఖ్యమో అది చట్టంగా మారేవరకు కూడా అందరూ ఏకతాటి పైకి వచ్చి జాతీయ పార్టీలైన కాంగ్రెస్హోబిజెపిహోవివిధ పార్టీల సహకారంతో బిల్లుగా పాస్ అయ్యేవరకు బీసీ రాజ్యాధికార సమితి నిరంతరం పోరాడుతుందన్నారు.హోబీసీ ల పైన ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వం బీసీహో42 శాతం రిజర్వేషన్హోచట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. 42శాతం ప్రకారం చట్టసభలలో కూడా బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని, కేంద్రం ప్రవేశపెట్టిన మహిళ కోట 33 శాతంహోబిల్లులో కూడా బీసీహో మహిళా వాటా ఎంతో తేల్చాలని కోరారు. ఈకార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ నర్సంపేట ఇంచార్జ్ వంగ రవి యాదవ్హోనర్సంపేట కన్వీనర్ కొండ శ్రీశైలంహోనర్సంపేట బాధ్యులు కుండే ప్రభాకర్హోకుస రాజేందర్హోరామగిరి నాగరాజుహోసిల్ల సుమన్హోకొల్లాపు విషు మూర్తి తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి

### -జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

### -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

వేములవాడ,మార్చి 28( సాక్ష్యం న్యూస్ ) :
రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరానికి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)







రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు మీడియాలో వస్తున్న అనారోగ్యకర భాష నియంత్రణకు మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వేములవాడలోని మున్నూరుకాపు సంఘం భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గం మహాసభ జరిగింది. ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం కాకుండా ప్రజల పక్షం, పాత్రికేయుల పక్షం ఉండాలని, అదే లక్ష్యంతో ఏర్పడిన ఫెడరేషన్ జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ నెంబర్ వన్ యూనియన్ గా బలపడుతుందని, రాబోయే కొద్దిరోజుల్లో అన్ని జిల్లాల్లో మహాసభలు నిర్వహించి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ జరుపుతామని అన్నారు.
ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాజన్న-సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. వేములవాడ నియోజకవర్గం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ, వెంటనే స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వాలని తీర్మానించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు ఇవ్వాలని కోరుతూ మహాసభ తీర్మానించింది.

### వేములవాడ నియోజకవర్గ కమిటీ ఎన్నిక...

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వేములవాడ నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తొగరి కరుణాకర్, కార్యదర్శిగా సుంకరి నరేందర్, కోశాధికారిగా బోప్ప బిక్షపతి, ఉపాధ్యక్షులుగా అవధూత శ్రీధర్, కవ్వాల సురేందర్, ఎండి షరీఫ్, సహాయ కార్యదర్శులుగా గొల్లపల్లి వేణు, కోటగిరి రాజశేఖర్, గోపు ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు చల్లా రమేష్, వాసం వెంకటస్వామి, ఎగుమంటి మూర్తి రెడ్డి, కళ్యాడపు వెంకటమల్లు, చక్రహరి దేవేందర్ రాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, నడిగట్ల బిక్షపతి, సయ్యద్ షబ్బీర్ లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల పక్షపాతి

**ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది**
**కోదాడ ఎమ్మెల్యే పద్మావతి**

కోదాడ మార్చి 28 (సాక్ష్యం)

కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల పక్షపాతి అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు శుక్రవారం కోదాడ పట్టణంలోని దేగ బాబు ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం పక్షాన ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్ ను ప్రారంభించి మాట్లాడారు. లౌకిక వాదం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని



దేశంలో ముస్లింలు అందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు ముస్లింలు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు ముస్లింల ఈద్గాలు మసీదులు షాది ఖానాలు పీర్ల కొట్టాల అభివృద్ధికి మైనార్టీ విద్యాసంస్థల బలోపేతానికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు నియోజకవర్గ ప్రజలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని అన్నారు రంజాన్ మాసం పవిత్రతకు మారుపేరు అన్నారు నియోజకవర్గం ముస్లింలు అందరికీ ముందస్తుగా రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ తహసిల్దార్ వాజిద్ అలీ, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్,స్థానిక ముస్లిం మత పెద్దలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు

సీఐ శివశంకర్ నాయక్

కోదాడ మార్చి 28 (సాక్ష్యం)

పేకాట ఆడితే చట్ట పరమైన చర్యలు తప్పవని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం గతంలో పేకాట ఆడుతూ



పోలీసులకు చిక్కిన నేరస్తులను బైండ్ ఓవర్ చేసి మాట్లాడారు. మరోమారు పేకాట ఆడుతూ చికితే కఠినమైన చర్యలు ఉంటాయని వారిని హెచ్చరించారు. ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పట్టణ ఎస్ఐ ఎస్కే సైదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

కోదాడ మార్చి 28 (సాక్ష్యం)

వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కోదాడ శివారు ప్రాంతమైన తమ్మర గ్రామంలోని సుందరయ్య కాలనీ లో ఇటీవల కాలంలో ఆక్సిడెంట్ కు గురి అయి అనారోగ్యంతో



బాధపడుతున్న అప్పన రామారావు కు బియ్యం,నిత్యావసర సరుకులు వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు దాతలు పసుమర్తి చంద్రకాంత్ శ్వేత మరియు మేళ్లచెరువు కిషోర్ వాసవి దంపతుల సౌజన్యం తో అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు ,సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్ సి బెలిదే భరత్, డిపిఓ బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గుడుగుంట్ల సాయి, యూత్ క్లబ్ కోశాధికారి అఖిల్ సాయి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

కోదాడ మార్చ్ 28 (సాక్ష్యం)

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. రైన్ ఎక్స్ కంపెనీలో 16 మంది సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం ఏడు లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ అభినందించడం జరిగింది. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను ఆరు నెలలు ఇంటెన్షిప్ పూర్తి చేసుకొని మంచి పొజిషన్కు వెళ్లాలని సలహా ఇచ్చారు డిసెంబర్లో జరిగిన ఈ డ్రైవ్ లో 16 మంది సెలెక్ట్ అయినా ఏప్రిల్ పదో తారీఖున కంపెనీలో జాయిన్ అవ్వాలి అని కంపెనీ హెచ్చ ఆఫర్ లెటర్స్ మెయిల్ ద్వారా పంపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ అజాజ్, అధ్యాపక మిత్రులను అభినందించడం జరిగింది



## సివిల్ సర్వీస్ అభ్యర్థులకు 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఉచిత శిక్షణ తరగతులు

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి ప్రశంస

హైదరాబాద్(సాక్ష్యం): మల్లా రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మరియు





మెడ్చల్ MLA చామకూర మల్లా రెడ్డి .....హైదరాబాద్ లోని 21st సంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మరియు ఇతర విభాగాల విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ కోసం నిర్వహిస్తున్న ఉచిత మాస్టర్ క్లాస్ ఒరియంటేషన్ సెషన్లను అభినందించారు. శుక్రవారం, 21st సెంచరీ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ గారు మరియు డైరెక్టర్ డా. భవాని శంకర్ గారు మల్లా రెడ్డి యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆయనను కలసి ఈ కార్యక్రమం గురించి వివరించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) లో భాగంగా ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంలో మల్లా రెడ్డి గారు విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు జూన్‌లో భారీ స్థాయిలో సెమినార్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కేవలం సాఫ్ట్‌వేర్ మరియు MNC ఉద్యోగాలకే పరిమితం కాకుండా, IAS మరియు IPS స్థాయిలో ఎదగాలని విద్యార్థులు లక్ష్యంగా పెట్టుకోవాలి అని అన్నారు .

ఈ సమావేశంలో మల్లా రెడ్డి ఇన్స్టిట్యూషన్స్ ఆపరేషన్స్ డైరెక్టర్ శ్రీ ప్రవీణ్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న విశేష కృషికి మల్లా రెడ్డి గారు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యా రంగానికి అందిస్తున్న మద్దతుకు గుర్తుగా, శ్రీ పి. కృష్ణ ప్రదీప్ గారు MLA చామకూర మల్లా రెడ్డిని సత్కరించారు.

## వరంగల్ నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి

బీజేపీ వరంగల్ హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్ సంతోష్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ లో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని బీజేపీ వరంగల్ హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్ సంతోష్ రెడ్డి లు ఆరోపించారు. హనుమకొండ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో బీజేపీ వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్, కొలను సంతోష్ రెడ్డి లు మాట్లాడుతూ హన్మకొండలో ఒక ముస్లిం అమ్మాయికి జాబ్ చూపించినందుకు సాయి చరణ్ అనే యువకుడిని వరంగల్ మహా నగరం అంతా తిప్పుకుంటు కర్రలు, బెల్ట్ తో మూకుమ్మడిగా దాడి చేయడం హేయమైన చర్య అని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటీవల చెన్నైలో ఎన్ఐఏ వాళ్లు పట్టుకునే వరకు వరంగల్ నగరంలో బిర్యాని సెంటర్ నడిపే వ్యక్తి ఒక మత సంస్థకు జాతీయ అధ్యక్షుడు వరంగల్ లో ఉన్నాడని తెలియని దుస్థితిలో పోలీసు వ్యవస్థ ఉందన్నారు. దీన్ని చూస్తుంటేనే అర్థం అవుతుంది వరంగల్లో పోలీసు వ్యవస్థ ఎంతా మొద్దు నిద్రలో ఉంది అని అన్నారు. ఎన్ఐఏ వాళ్ళు పట్టుకున్న వ్యక్తిని స్థానిక పోలీసులు వదిలిపెట్టారని చెప్పారు. ఆ వ్యక్తి కూడా మా సంస్థ నిషేధిత జాబితా లేదు కాబట్టి నన్ను వదిలిపెట్టారు అని ప్రకటించాడు. అంతే తప్ప తన కార్యకలాపాలను ఆపుతానని కానీ తన కార్యకలాపాలు ఈ దేశాన్ని ప్రజలకు ఆటంకంగా ఉన్నాయని కానీ చెప్పలేదని గుర్తు చేశారు. ఇటీవల మరో సంఘటన జరిగిందని హిందూ స్కూల్ బాలికలు టార్గెట్ చేస్తూ పెద్ద డ్రగ్స్ సెక్స్ రాకెట్ ముఠా తయారయ్యిందని,అది పూర్తిగా ముస్లిం యువకులు నడిపిస్తున్న సంస్థ, దానిని పోలీసులు కావాలని వక్రీకరించి మరో ఇద్దరు మహిళలను పెట్టి ఆ కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారు. అది ముమ్మాటికి వరంగల్ నగరంలోని హిందూ స్కూల్ బాలికలను టార్గెట్ చేస్తూ వారిని డ్రగ్స్ కు సెక్స్ కు బానిసలుగా ఊబిలోకి దించడానికి ఏర్పడ్డ ముస్లిం సంస్థ అని ఆరోపించారు. అలాంటి ముఠాపై మామూలు కేసులు పెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు పోలీసులని, స్థానిక మంత్రి కొండా సురేఖ అండదండలతోనే వరంగల్ నగరంలో ఒక వర్గం వారు రెచ్చిపోతున్నారని సంచలన వ్యాఖ్యలు



చేశారు. ముస్లిం తీవ్రవాద సంస్థలను నడిపే వారికి పూర్తిగా మంత్రి కొండ సురేఖ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సహకరిస్తున్నారు. కొండా సురేఖ అండ చూసుకొని ఈ ముఠా మరింత రెచ్చిపోతున్నారన్నారు. గతంలో సాయిబాబా గుడి పూజారి హత్య ముమ్మాటికీ ఈ తీవ్రవాద సంస్థల పనే , అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం నిందితుడికి వత్తాసు పలికి,ఎలాంటి విచారణ లేకుండా కేసును పక్కదారి పట్టించిందని, బిఆర్ఎస్ , కాంగ్రెస్ వల్లే వరంగల్ లో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. ముస్లిం ఓటు బ్యాంక్ రాజకీయం కోసం నగరాన్ని సర్వ నాశనం చేయడానికి పూనుకున్నారని, ఈ ఘటనలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఇన్ని ఘటనలు జరిగిన బిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీల నేతలు కనీసం స్పందించడం లేదని విమర్శించారు. ఇంత పెద్ద డ్రగ్స్, సెక్స్ రాకెట్ బయటపడ్డ కుడా కనీసం ఖండించక పోవడం వల్ల వాళ్లపై అనుమానం కలుగుతుందన్నారు. పోలీసులు ఎస్.బి,ఇంటలిజెన్స్ విగ్స్ ఏం పని చేస్తున్నాయో అర్థం కావడం లేదన్నారు.బీజేపీ నరేంద్ర మోడీ సారథ్యంలో అభివృద్ధి ఎజెండాతో ముందుకు పోతుందని తెలిపారు. కాంగ్రెస్ ,టిఆర్ఎస్ పార్టీలు మాత్రం ముస్లిం ఓటు బ్యాంకు కోసం తీవ్రవాద సంస్థల ఎజెండాతో ముందుకు పోతున్నాయని తెలిపారు. బీజేపీ నరేంద్ర మోడీ సారథ్యంలో వరంగల్ నగరాన్ని సర్వతో ముఖాభివృద్ధిగా అభివృద్ధి చేయడానికి పాటుపడుతుందన్నారు. అందుకోసం స్మార్ట్ సిటీ, హృదయ పథకం,అమృత పథకం,వరల్డ్ హెరిటేజ్ సిటీగా యునెస్కో (ప్రాచీన నగరంగా) గుర్తింపు, ఎయిర్ పోర్టు, జాతీయ రహదారులు,రైల్వే పరిశ్రమలు టెక్స్టైల్ పరిశ్రమలు స్థాపించే పనిలో బీజేపీ ఉందన్నారు. దేశాన్ని నగరాన్ని విచ్చిన్నం చేసే పనిలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్,రత్నం సతీష్ షా,పరకాల బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్:
ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జనగామ జిల్లా కొడకండ్ల మండలం ,నీలిబండ తండా గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక ప్రభుత్వ కార్యక్రమాలు ఆరు గ్యారంటీల అమలు తోపాటు ఇందిరమ్మ గృహాలను పైలట్ గ్రామంలో మంజూరు చేయడం పట్ల ఆమె ప్రభుత్వం పనితీరుకు అభివృద్ధికి మరో రూపమని అన్నారు పైలెట్ గ్రామంలో నీలిబండ తండా గ్రామ పంచాయతీని ఎంపిక చేసి మొదటి విడతలో 46 మంది లబ్ధిదారులను గుర్తించి లబ్ధిదారుల అందరికీ ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం త్వరితగతిన ఏర్పాటు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అభివృద్ధి ప్రాజెక్ట్‌లో భాగంగా రెవిన్యూ గ్రామపంచాయతీకి పూర్తిస్థాయిలో రైతు బంధు వేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు ఒక్కో ఇందిరమ్మ గృహాలకు ఐదు లక్షల రూపాయలు మాత్రమేనని పైలెట్ గ్రామంలో మరో లక్షణ అదనంగా ఇస్తూ6 లక్షల నిధులను మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నిజం చేయాలని ప్రభుత్వలక్ష్యంగా ఉందన్నారు ఈ రోజు గ్రామ అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు దోహదం చేసే చరిత్రాత్మక గ్రామప్రజలకు శుభసందర్భమని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మండల



రోజని ఆమె అన్నారు ఈ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు గృహ భద్రత అందించే దిశగా ప్రభుత్వం కట్టుదిట్టంగా పనిచేస్తోందన్నారు ప్రగతికి పునాది పడిన ఈ శుక్రవారం రోజు ఇన్చార్యులు మండల ముఖ్య నాయకులు డైరెక్టర్లు గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు మహిళా అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మత సామరస్యానికి,సోదర భావానికి ప్రతీక రంజాన్ మాసం - యాసారపు కరుణాకర్

జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా చౌడారం గ్రామంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన జనగామ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి యాసారపు కరుణాకర్. ఈ సందర్భంగా మాట్లాడిన కరుణాకర్ హిందూ ముస్లిం ల సోదర భావాన్ని తెలిపేది రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో షేక్ లకుమ్, నౌషాద్ , ఎండి గఫార్,సీనియర్ జర్నలిస్టు జెరిపోతుల శ్యామ్ ,కమల్, భాషా,నన్ను, మదార్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

**మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**

కోదాడ మార్చి 28(సాక్ష్యం)

మార్చి 30న హుజూర్నగర్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభించనున్న రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న సందర్భంగా నడిగూడెం మండలం నుంచి వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , పార్టీ శ్రేణులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు యాతాకుల జ్యోతి మధుబాబు విజ్ఞప్తి చేశారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన గుత్తా సుఖేందర్ రెడ్డి

చిట్యాల మార్చి 28(సాక్ష్యం):
చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ముఖ్యమంత్రి



సహాయనిధి మంజూరు ఐనా లబ్ధిదారులు ఐతరాజు లింగమ్మ 15వేలు,సాగర్ల అండాలు 19 వేలు,బెలిజ శంకరయ్య 30 వేలు లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు,మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి,మర్రి రమేష్, పాకాల దినేష్,ఉయ్యాల నరేష్, గుత్తా రవీందర్ రెడ్డి,అనంతల శంకర్,పోలగోని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సాదుల పవన్ కుమార్

సిద్దిపేట సాక్ష్యం న్యూస్:



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం హర్హులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ యువతకు రాజీవ్ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణ యించిందని,ఈ పథకాన్ని సద్విని యోగం చేసు కోవాలని పేర్కొన్నారు. కేటగిరి -1 కింద రూ , లక్ష వరకు రుణం అందించి,80 శాతం రాయితీ ఇస్తుందని, క్యాటగిరి -2 కింద రు,లక్ష నుంచి రూ ,2 లక్షల వరకు రుణాలను మం జూరు చేసి 70 శాతం రాయితీ కల్పిస్తుందని, కేటగిరి-3 కింద రూ 2 లక్షల నుండి రూ 3లక్షల వరకు రుణాలను అందజేసి 60 శాతం రాయితీ ఇవ్వనుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న, ఈ కార్యక్రమాన్ని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ, యువత అర్హులైన వారంద రూ వచ్చేనెల ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలా నికే ఉద్యోగాలతోపాటు ఉపాధి కల్పనపై దృష్టి పెట్టిందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పేదలకు సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాల అమలుకు రేవంత్ సర్కార్ సన్నద్ధం అయిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి మార్చి నుంచి ఏప్రిల్ 5 వరకు రాష్ట్రం యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని ఉపాధి పొందాలని ఆయన కోరారు. రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని హామీలను ముందుకు తీసుకొస్తామని తెలియజేశారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

ఎమ్మెల్యే నాయిని

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజిపేట లోని జామా మస్జిద్ పారడైజ్ ఫంక్షన్ హాల్ లో కార్పొ రేటర్ జక్కుల రవీందర్ యాదవ్‌హఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా , మీర్జా అజీజుల్లా బేగ్ , సయ్యద్ రజాలి , సుంచు అశోక్ అబు బాకర్ , మొహమ్మద్ యూనస్ తహశీల్దార్ భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: సంగోజు శ్రీనివాస్

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించింది. రాష్ట్రంలోని అర్హులైన యువకులకు ప్రభుత్వం రూపాయలు నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం చేయనున్నది. ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస పథకం ప్రకటించింది. జనగామ జిల్లాలో అర్హులైన ప్రతివారు మన జనగామ స్వర్ణకార సభ్యులు ప్రతి ఒక్కరూ అప్లై చేసుకోగలరు. స్వయం ఉపాధి పథకాల కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్త. ప్రభుత్వం సబ్సిడీ వాటాను పెంచడంతో చాలామందికి ఆర్థికంగా సహాయం అందుతుంది. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. కావున ప్రతి ఒక్కరూ స్వర్ణకారులు పథకాన్ని ఉపయోగించుకోవాలని అని అన్నారు.



## 200 ముస్లిం సోదరులకు పండగ సామాగ్రిని అందజేసిన బచ్చన్నపేట మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ పుష్ప బాలకిషన్ గౌడ్

జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని



బచ్చన్నపేట మాజీ ఎంపిటిసి మరియు మాజీ సర్పంచ్ పుష్ప బాలకృష్ణ గౌడ్ అన్నారు. హితాన్ని బోధించే పండుగ రంజాన్.ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండగకు కావాల్సిన సామాగ్రిని ఇవాళ పంపిణీ చేశారు. మండల కేంద్రంలో మసీదులో శుక్రవారం ప్రార్థన అనంతరం 200 ముస్లిం కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా పుష్ప బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని ఆయన అన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని,ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్, సంషీర్,అజీమ్, జావిద్, జహంగీర్, షాకీర్, రామకృష్ణ, షబ్బీర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ బెట్టింగ్ ల జోలికి వెళ్లొద్దు జీవితాలు నాశనం చేసుకోవద్దు

### పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్

సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 28):



ఆన్ లైన్ బెట్టింగ్, లు గేమ్ ల జోలికి వెళ్ళి అందమైన జీవితాన్ని నాశనం చేసు కోవద్దని పాపన్న పేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్ర వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐపిఎల్ మ్యాచ్ లు జరుగుతున్న వేళ ఆన్ లైన్ బెట్టింగ్ లకు పాల్పడి, ఆర్థికంగా నష్ట పోవద్దన్నారు. అలాగే ఆన్ లైన్ గేమ్స్ కూడా , ప్రమాద కర మన్నారు. యువత తెలిసీ, తెలియక ఆన్ లైన్ బెట్టింగ్ ల జోలికి వెళ్ళి, నష్ట పోయి, చివరకు దిక్కుతోచని పరిస్థితి లో ఆత్మ హత్య లకు పాల్పడు తున్నారని తెలిపారు. ఆన్ లైన్ మోసాలకు , బెట్టింగ్ లకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఖేడ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ తరపున ఇఫ్తార్ విందు కార్యక్రమం...

నారాయణఖేడ్ నియోజకవర్గం మార్చ్ 28( సాక్ష్యం న్యూస్)

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో లారీ ఓనర్స్ అసోసియేషన్ తరపున పెద్ద మసీదులో ఇఫ్తార్ విందు కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా నారాయణఖేడ్ లారీ ఓనర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఫిరోజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా కూడా ఈ సంవత్సరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాము మరియు ఇట్టి కార్యక్రమాన్ని లారీ ఓనర్స్ అందరూ కలిసిమెలిసి చేసుకుంటామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ప్రెసిడెంట్ మొహమ్మద్ ఫిరోజ్ వైస్ ప్రెసిడెంట్ ముక్రం ఖాన్ మరియు అబ్దుల్ సత్తార్, షరీఫ్ పటేల్, ఖరార్ హుస్సేన్, ఆరిఫ్ పటేల్, మహమ్మద్ కయ్యుమ్, ఇలియాస్ పటేల్, ఇమ్రాన్ ఖత్తెబ్, అషు ఖాతీబ్, ఖాజా పటేల్, జావీద్, తదితరులు లారీ అసోసియేషన్ ఓనర్స్ అందరూ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

**బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు**

**ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావొద్దు**

**జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి**

**మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం**

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ములుగు ప్రతినిధి మార్చి 28 ( సాక్ష్యం న్యూస్):

పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు.

శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, షేక్ రిజ్వాన్ బాషా, దివాకరా టి ఎస్, అద్వైత్ కుమార్, రాహుల్ శర్మ, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

### ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ మహేందర్

ములుగు ప్రతినిధి, మార్చి 28(సాక్ష్యం న్యూస్):

జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో , ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.





ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు

శుక్రవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. తన ఛాంబర్లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్ లతో కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. డి ఎస్ పి రవీందర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టి వడ్డీ జరిమానా మాఫీ

ములుగు ప్రతినిధి మార్చి 28(సాక్ష్యం న్యూస్)

జీఎస్టీ అమలు లోకి వచ్చిన తొలి మూడు సంవత్సరాలలో పన్ను చెల్లింపు దారులు ఎదుర్కొన్న వివిధ సాంకేతిక సమస్యల వలన పన్ను చెల్లింపులలో వ్యత్యాసములు ఏర్పడినవి. వీటిపై జీఎస్టీ అధికారులు పన్ను మదింపు చేసి పన్ను, జరిమానా మరియు వడ్డీ చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. అయితే, సదరు పన్ను చెల్లింపు దారుల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిగణించి ప్రభుత్వం అట్టి పన్ను ను చెల్లించినచో జరిమానా మరియు వడ్డీలను మాఫీ చేయుటకు ఒక పథకం ప్రవేశపెట్టినది. దీని ప్రకారం, 2017 -18 , 2018 -19 మరియు 2019 -20 సంవత్సరాలకు గాను మదింపు చేసిన పన్ను మొత్తాన్ని చెల్లించినచో దానిపై వేసిన జరిమానా (పెనాల్టీ) మరియు వడ్డీలు మాఫీ చేయబడతాయి. అప్పీలేట్ అథారిటీ లేదా కోర్ట్ లో ఛాలెంజ్ చేసిన మదింపు ఉత్తర్వులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. అయితే, సదరు మదింపు చేసిన పన్ను ఈ నెల 31 వ తేదీ లోపు చెల్లించిన వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకంను వినియోగించుకో దలచిన పన్ను చెల్లింపు దారులు 31 మార్చ్ 2025 లోగా పన్ను చెల్లించి, 30 జూన్ 2025 లోగా జిఎస్టి పోర్టల్ ద్వారా సదరు దరఖాస్తు ను సమర్పించవలసి ఉంటుంది. కావున, అధిక సంఖ్యలో పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, గడువు ముగియడానికి యింకా రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న కారణంగా ఆసక్తి గల పన్ను చెల్లింపుదారులు దరఖాస్తు తో నిమిత్తం లేకుండా గడువు లోగా పన్ను చెల్లించవలసినదిగా సెంట్రల్ జీఎస్టీ కస్టమ్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమీషనర్ సందీప్ ప్రకాష్ స్టేట్ జిఎస్టి కమీషనర్ శ్రీమతి హరిత గారు తెలిపారు. గడువులోగా పన్ను చెల్లించుటలో గాని, ఆ తర్వాత దరఖాస్తు చేయడంలో గాని ఎటువంటి సమస్యలు వచ్చినా లేదా మరిన్ని వివరములు తెలుసుకొనదలచినా తమ పరిధి లోని జిఎస్టి అధికారులను సంప్రదించ వలసినదిగా వారు కోరారు

## బాధితకుటుంబాలను తక్షణమే ఆదుకోవాలి: రేగా

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 28,( సాక్ష్యం న్యూస్),

భద్రాచలంలో కూలిన భవన శిధిలాల కింద మృత్యువాత పడ్డ బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు పెద్ద ఎత్తున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరారు. ఈవో ఫిర్యాదు చేసినప్పటికీ వారికి అండగా నిలబడ్డ అదృశ్య శక్తి ఎవరో తెలియాల్సి ఉందన్నారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పాత బిల్డింగ్ పై ఆరంతస్తులు నిర్మాణం చేపట్టడం మామూలు విషయం కాదన్నారు.ఈ



నిర్మాణాన్ని ఈవో అడ్డుకున్నప్పటికీ ఆరంతస్తుల నిర్మాణానికి ప్రోత్సహించిన వారు కార్మికులు మృతి చెందితే ఎందుకు స్పందించడం లేదని గ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఉద్యోగంతో పాటు రూ .కోటి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు, పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ :

జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున స్థానిక కామాక్షి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన దావత్ యే ఇఫ్తార్ విందు




కార్యక్రమంలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక.శివరాజ్ యాదవ్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం. సోదరులు మతపెద్దలు , ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మొక్కజొన్న రైతులకు నష్ట పరిహారం

### వైఫల్యంపై రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ పర్యటన

ములుగు ప్రప్రతినిధి మార్చి 28 (సాక్ష్యం న్యూస్):

ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలంలలో సంభవించిన మొక్కజొన్న వైఫల్యం పై తేదీ. 25.3. 2025 రోజున రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఆధ్వర్యం లో ఆ ప్రాంత రైతులతో, అధికారులతో సమావేశం నిర్వహించి సమావేశంలో అందరి అభిప్రాయాలు సేకరించి రైతులకు త్వరితంగా స్వాంతన చేకూర్చే విధంగా పలు సూచనలు చేయడం జరిగినది. దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగము నేటి వరకు క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది. కమిషన్ సూచించిన విధంగా ఆత్మహత్య చేసుకున్న రైతు యొక్క గృహాన్ని త్రీ మెన్ కమిటీ సందర్శించి నివేదికను తయారుచేసి జిల్లా అడ్మినిస్ట్రేషన్ కి పంపడం జరిగింది. దీంతోపాటుగా మృతుని యొక్క కుటుంబానికి సత్వర ఆర్థిక సహాయం చేయుట కొరకు 25 వేల ఆర్థిక సహాయం ట్రైబల్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా జీవోఎంఎస్ నెంబర్.70 ప్రకారము మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా ఎన్.ఎఫ్. బి.ఎస్. స్కీం కింద 20 వేల ఆర్థిక సహాయం చేయుటకు గాను చేయూత పోర్టల్ ద్వారా అప్డేట్ చేయడం జరిగినది. అదేవిధంగా కమిషన్ యొక్క మరొక సూచన ప్రకారం మృతుని యొక్క పిల్లలను ఏహెచ్ఎస్ బాయ్స్ లక్ష్మీ నగర్, టీ డబ్ల్యూ పిఎస్ చిరుతపల్లి నందు అడ్మిషన్ చేయడం జరిగినది. మరియొక కూతురిని స్థానిక అంగన్వాడీలో చేర్పించడం జరిగినది. పంట నష్టానికి సంబంధించిన నష్టపరిహారాన్ని నిర్దేశించుటకు శనివారం కంపెనీ యొక్క ప్రతినిధులు ఆర్గనైజర్స్ తో కలెక్టరేట్ లో మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. మీటింగ్లో పూర్తి నష్టపరిహార విలువను నిర్ధారించి నష్టపోయిన రైతులకు మేరుగా వారి అకౌంట్లో నష్టపరిహార మొత్తాన్ని వేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కమిషన్ యొక్క మరొక సూచన ప్రకారము నష్టం సంభవించిన మండలాలలో అనగా వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబం లోని వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడు మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉగాది వేడుకలు

ములుగు ప్రతినిధి మార్చి 28(సాక్ష్యం న్యూస్)

ఉగాది పర్వదిన%శీ% ఉత్సవ వేడుకలు పురస్కరించుకొని ముందస్తుగా ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉగాది ఉత్సవ వేడుకలు గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయ సిబ్బంది ఉగాది పచ్చడి తీపి కారం చేదు మమకారం తెలుగు సాంప్రదాయబద్ధంగా ఉండే విధంగా ఏర్పాటు చేశారు. ఉగాది పచ్చడిని కార్యాల సిబ్బంది అధికారులు కార్యాలయం విచ్చేసిన గ్రామ పెద్దలు పుర ప్రముఖులకు అందజేశారు. ఒకరికొకరు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముందుగా కార్యాలయంలో గంప చిట్టి. కబేలాల వేలంపాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి ఎంపీ ఓ కుమార్. సిబ్బంది సర్వ వెంకన్న. లక్ష్మీనారాయణ. గ్రామ పెద్దలు ఎండి అయోబ్.గంపల శివకుమార్. గీకూరు భాగ్య మదరి రాంబాబు. రతన్. రాజు రవి తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ మతసామరస్యానికి ప్రతీక..

### ఘనంగా రంజాన్ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 28 ,(సాక్ష్యం న్యూస్) రంజాన్ మతసామరస్యానికి ప్రతీక అని, మానవాళికి మంచి జీవన



మార్గాన్ని సూచించే దివ్యమైన పర్వదినం అని ఎక్సెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ బాను ఖాన్, కరెస్పాండెంట్ జే.ఎం ఖాన్ అన్నారు .శుక్రవారం పాఠశాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మానవత్వాన్ని మేలుకొలిపే పవిత్రమైన మాసంఅని, మానవాళికి మంచి జీవన మార్గాన్ని సూచించే పర్వదినం అన్నారు. రంజాన్ స్ఫూర్తిని అందించే పవిత్రమైన పండుగ. ప్రతి ఒక్కరూ దాని సారాన్ని తెలుసుకొని సద్భావంతో జీవించాలన్నారు. రంజాన్ మాసాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించే ముస్లిం సోదర సోదరీమణులకు, ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఓబీలో రికార్డ్ సృష్టించిన పీకే ఓసిటు

### ఐదోఏడాది అవార్డు అందుకోనున్నమైన్.సిఎండి


భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 28 ,(సాక్ష్యం న్యూస్) , మణుగూరు ప్రకాశం ఖని ఓ సి టు ఓబీలో రికార్డ్ సృష్టించిందనీ సింగరేణి సంస్థ చైర్మన్ సీఎం డి ఎం బలరాం అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క రోజులో లక్ష నాలుగు వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీసి పీకే ఓ సి టు గని మరోసారి సత్తా



చాటిందన్నారు. సాధారణంగా మూడు షిఫ్టులలో కలిపి రోజువారీ టార్గెట్ 62,000 క్యూబిక్ మీటర్లు ఉండగా గురువారం ఒక్కరోజు 22.5 గంటలలో(1,04,000)లక్ష నాలుగు వేల క్యూబిక్ మీటర్ల ఓబీ తీసిన మైన్ గా పీకే ఓసి టు ఘనత సాధించిందన్నారు.పీకే ఓసి టు తన రికార్డును తానే బద్దలు కొట్టిందనీ తెలిపారు. 2020-21 ,2021-22,2022-23,2023-24, ఆర్థిక సంవత్సరాల లో ప్రతి సింగరేణి దే డిసెంబర్ 23 న యాంత్రిక సామర్థ్య వినియోగం లో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును పీకే ఓసి టు అందుకుందన్నారు. ఈ ఏడాది కూడా 2024-25 ఆర్థిక సంవత్సరం లో మరోసారి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును అందుకోనుందన్నారు. అత్యధిక ఓబీ రావడంతో ఆయన అధికారులను, కార్మికులను, యూనియన్ ప్రతినిధులను, పీకే ఓ సి టు ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీపతి గౌడ్ ,సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వీ. సూర్యనారాయణ, డైరెక్టర్ పీ.పీ కే. వెంకటేశ్వర్లు,మణుగూరు ఏరియా జిఎం రాంచందర్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 28,( సాక్ష్యం న్యూస్ ) భద్రాచలంలో జరిగిన ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించి,బాధిత కుటుంబాలను ఆదుకోవాలనీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ కట్టడాలు కడుతుంటే చూసి చూడనట్టుగా వ్యవహరించడం, అధికారుల నిర్లక్ష్యం వల్లనే పఈ ఘటన జరిగిందన్నారు. 30 సంవత్సరాల కిందట కట్టిన పునాది మీద ఆరంతస్తుల బిల్డింగు కడతానికి ప్రయత్నం చేసిన ఈ ట్రస్టు



యజమానిపై చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆ బిల్డింగు పర్మిషన్ ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలని ,ప్రజా సేకరణ చేపట్టకుండా ఎలా పర్మిషన్ ఇచ్చారో ఈ ప్రభుత్వాలు,పాలకులు తెలపాలన్నారు.ఈ ఘటన పై న్యాయ విచారణ జరిపించి బాధితులని ఆదుకోవాలని ఆ కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్,పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు కప్పల సూర్యకాంతం పి వై ఎల్ జిల్లా నాయకులు బర్ల రామకృష్ణ,భవన నిర్మాణం జిల్లా అధ్యక్షులు యర్నం శ్రీనివాస్, జిల్లా నాయకులు కొమరం మల్లేష్,నాయకులు వినేష్ మహిళా సంఘ నాయకురాలు శిరీష,రమ్య ,తదితరులు ,పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

### రక్తదాన శిబిరానికి విశేష స్పందన: గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్

ములుగు ప్రతినిధి మార్చి 29 (సాక్ష్యం న్యూస్): సమాజంలో ఆపదలో ఉన్న వారికి






దాతలు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ అన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల అనుసారం, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచనల ప్రకారం శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం.సంపత్ రావు (టీజీవో ములుగు జిల్లా అధ్యక్షులు) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తలసేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి



ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. రక్తదాతలకు గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఇట్టి కార్యక్రమానికి విశేష స్పందన రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో 280 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఎంజిఎం వారు 148, రెడ్ క్రాస్ వారు 132 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ములుగు లయన్స్ క్లబ్, ములుగు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రక్తదాన శిబిరంలో అరటి పండ్లు మినరల్ వాటర్ బ్లడ్ దాతలకు అందజేసినారు.

ఈ కార్యక్రమంలో , టీజీవో, టీఎన్జీవో, ఉపాధ్యాయ సంఘాలు, లయన్స్ క్లబ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, సిఆర్పిఎఫ్ ములుగు, స్టేట్ బెటాలియన్ చల్వాయి, పోలీస్ శాఖ, వివిధ సంఘాల ఫోరమ్స్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెర్గు రమేష్ కార్యదర్శి చుంచు రమేష్ కొండి సాంబశివ, డి. బలరాం రెడ్డి, ముక్కు సుబ్బారెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కార్యదర్శి కోశాధికారి చుంచు రమేష్ సిరూప సతీష్, వివిధ కార్యాలయాల ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ములుగు యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అవడంలో టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ కె రామకృష్ణ, సెక్రెటరీ కందుల జీవన్ కుమార్ ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి టీఎన్జీవోస్ అధ్యక్షులు పూలు రాజు సెక్రెటరీ చైతన్య మరియు సంఘ నాయకులు ఏం డి రఫీక్, జి జవహర్ రెడ్డి, కే శిరీష ఎం రాజు దేవరాజ్ శైలజ దుర్గారావు జవహర్ రెడ్డి బాలయ్య నరసింహ రాజేశ్వరరావు డి రాజు, ప్రదీప్ శ్రీవాణి సరిత పిట్టల రవి దిలీప్ కుమార్ సౌమ్యారెడ్డి పరం సింగ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అల్లర్లు సృష్టించే వారిపై చర్యలు చేపట్టాలి: అయోధ్య

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 28 ,(సాక్ష్యం న్యూస్): పినపాక నియోజకవర్గంలో ఇసుక ర్యాంపుల పేరుతో గిరిజన గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి డిమాండ్ చేశారు.శుక్రవారం మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గోదావరికి రెండు వైపులా ఉన్న పినపాక నియోజకవర్గం ,భద్రాచలం నియోజకవర్గం లో సుమారు 20 కి పైగా ఇసుక ర్యాంపులు ద్వారా గిరిజన సొసైటీలు ఏర్పరిచి, వారి సంఘాల ద్వారా ప్రభుత్వం ఇసుక తరలింపు జరుగుతుందన్నారు. 2009 సంవత్సరం నుండి పినపాక నియోజకవర్గం లో మణుగూరు మండలం రామంజవరం పంచాయతీలో ప్రారంభమైందనీ,ప్రకృతిలో కూడిన ఇసుక సంపద ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయలు ఆదాయం తెచ్చిపెడుతుందన్నారు. సుమారు 4000 మంది గిరిజన సొసైటీల ద్వారా ఆదాయం పొంది గిరిజనులు , ఇసుకను తరలించే పదివేల లారీ యజమానులు, వారి డ్రైవర్స్ క్లీనర్స్ 20,000 మంది, లారీలకు ఇసుక దొరలకుండా పట్టాలు కట్టే కూలీలు సుమారు 6000 మంది పైగా కూలీలు పనిచేస్తున్నారనీ తెలిపారు. వాటి మీద ఆధారపడే చిన్న సన్నకారు వ్యాపారస్తులు కొన్ని వందల మంది ఇసుక తరలింపు సంపదలో ప్రత్యక్షంగా పరోక్షంగా ఆదాయం వచ్చే గోదావరి తల్లి పండించే పంటలో ప్రభుత్వం , పైన పేర్కొన్న వారందరికీ వేల కోట్ల




రూపాయల జీవన భృతి అందిస్తుందనన్నారు.2009 సంవత్సరంలో ప్రారంభమైన ఇసుక ర్యాంపుల ద్వారా కాంట్రాక్టర్లు అనేకమంది ఈ వ్యాపారం నడిపించి కొంతమంది ఇసుక వ్యాపారం ద్వారా బాగుపడ్డారు కొందరు నష్టపోయారు. సుమారు 16 సంవత్సరాల వరకు ఇసుక వ్యాపారం వలన ఎలాంటి గొడవలు లేకుండా నియోజకవర్గంలో ఇసుక తరలింపు కొనసాగాయనీ,2019 సంవత్సరం నుండి ఇసుక ర్యాంపులో రాజకీయ జోక్యం ఎక్కువగా జరుగుతుందని అవినీతి అక్రమాలకు పైరవీలకు పాల్పడుతున్నారనీ అన్నారు. వీటిపై ఎమ్మెల్యే దృష్టి సారించి అందరికి న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, సహాయ కార్యదర్శి చింతల దశరథం, ఎస్ వి నాయుడు కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు , కన్నెబోయిన ప్రసాద్, దొండేటి ఏడుకొండలు, కొత్తపల్లి సీతారాములు, జక్కుల రాజబాబు, తోట రమేష్ ,రావుల రాములు, తదితరులు, పాల్గొన్నారు.

## ముస్లింసోదరులకు టిబిజికెయస్ ఇఫ్తార్ విందు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 28,( సాక్ష్యం న్యూస్ ) పరమ పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాంబే కాలనీ మహ్మదీయ మసీదులో శుక్రవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ను అందించారు.. ఈ కార్యక్రమానికి ఏరియా టి బి జి కె యస్ నాయకులు, బి ఆర్ యస్ నాయకులు హాజరై కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖురాన్ గ్రంథం అవతరించిన మాసంలో అత్యంత కఠినమైన దీక్షలతో నిష్టతో ఉపవాసం ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణుల



కోర్కెలు ఫలించాలని, కుల మత భేదాలకు అతీతంగా సింగరేణి సంస్థ, మణుగూరు ఏరియా పదికాలాల పాటు సుభిక్షంగా కొనసాగడానికి ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాలనీ కోరారు .అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇజ్రాయెల్, రామచారి మస్తాన్, ముకేశ్ కుమార్ , సేవా,వినయ్ కుమార్, పడ్డం శ్రీనివాస్, కటారి ప్రసాద్, ఇమ్రాన్, దుర్గ ప్రసాద్, రాము, రమేష్, వినోద్, నరేష్ , కళ్యాణ్ కుమార్ , రాజేష్, కోన వెంకటేష్,గుగులోత్ రమేష్,, రేవన్ ,బి ఆర్ యస్ మండల నాయకులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, ఎనిక ప్రసాద్, యం డీ హబిబ్ రమణ, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజలంతా సోదర భావంతో మెలగాలి




ములుగు ప్రతినిధి మార్చి 28(సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జమా మసీద్ లో రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి. లక్ష్మీనరసింహారావు ఇచ్చి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో లక్ష్మీనరసింహారావు రావు మాట్లాడుతూ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య స్నేహభావం పెంపొందించడానికి తోడ్పడతాయని . అల్లా దయతో అందరూ సుఖశాంతులతో, సహోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు.

ప్రజలంతా సోదరభావంతో మెలగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ , ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తుమ్మ మల్లారెడ్డి , ఎండి వలీబాబా, మాజీ ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందు నాయక్, కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు, ఎస్.కె అజ్మత్ ఖాన్, ఎజజు, దన్నపునేని కిరణ్, నూతి కృష్ణమూర్తి, కుమ్మరి చంద్రబాబు, కావేరి చిన్ని కృష్ణ, జాడి బోజారావు, గెండే పెల్లి నర్సయ్య, అంతటి నాగరాజు, మందపల్లి చంద్రం, పర్వతాల ఎల్లయ్య, దడిగల లక్ష్మణ్, బూర వెంకన్న, కొండాయి చిన్ని, ఖలీల్, చిప్ప నాగరాజు, వావిలాల రామ్ నర్సయ్య, శ్రీరాములు, మైమత్, మత గురువులు తదితరులు పాల్గొనడం జరిగింది




## బద్దం శ్రీనివాస్ రెడ్డి సన్మానించిన రెడ్డి సంక్షేమ సమాఖ్య

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 28 ,(సాక్ష్యం న్యూస్), మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడ్డిని రెడ్డి సంక్షేమ సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైన బద్దం శ్రీనివాస రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి , శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా బద్దం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం తరుపున లీగల్ అడ్వాయిజర్ గా ఉంటానని, న్యాయ స్థానం లో ప్రజల తరుపున అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యాక్రమం లో రెడ్డి సంక్షేమ సమాఖ్య సెక్రటరీ ఆలేటి అశోక్ రెడ్డి, ట్రెజరర్ గాయం అవినాష్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి, గణేష్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి రైస్ మిల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, సురేందర్ రెడ్డి,రాంరెడ్డి, గ్యాస్ కొండా రెడ్డి, రాఘవ రెడ్డి, ఉడుముల తిరుపతి రెడ్డి, దేవిరెడ్డి ఆదిరెడ్డి,కోట రాము, ఆదినారాయణ రెడ్డి, రెడ్డెమ్ శంకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,మౌనిక బేకరీ రవీందర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,తదితరులు ,పాల్గొన్నారు.




## చెక్కులను అందజేసిన ఆర్డీవో..

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 28,( సాక్ష్యం న్యూస్ )** భద్రాచలంలోని శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం



మాడవీధుల విస్తరణ కింద భూములు కోల్పోయిన కుటుంబాలకు ఆర్డీవో దామోదర్ రావు చెక్కులను అందజేశారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 40 కుటుంబాలకు రూ.34 కోట్ల 45 లక్షల 86 వేల 439 రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 కుటుంబాలకు రూ .10కోట్ల 82లక్షల చెక్కులు అందుకున్నారనీ తెలిపారు. మిగతా వారికి నేటిలోగా అందించడం జరుగుతుందన్నారు.

## వేసవి ఎండలతో తాగునీటి సరఫరాపై దృష్టి

### అధికారులతో సమీక్షించిన మంత్రి నారాయణ

అమరావతి,మార్చి28(సాక్ష్యం): ఎండలు దంచికొడుతున్నాయి.. రికార్డుస్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.. దీంతో, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఫోకస్ పెట్టింది ఆంధప్రదేశ్ ప్రభుత్వం.. మరోవైపు.. మున్సిపాలిటీల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మంత్రి నారాయణ దృష్టిసారించారు.. తాగు నీటి ఎద్దడి రాకుండా



తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు..వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.. తాగు నీరు సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు.. మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న తదితరులు పాల్గొన్నారు.. వారంలో మూడు సార్లు డ్రింకింగ్ వాటర్ సరఫరాపై సమీక్ష చేస్తానని వెల్లడించారు మంత్రి నారాయణ.. శివారు ప్రాంతాలకు కూడా అవసరమైన మేర డ్రింకింగ్ వాటర్ స్లపై చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.. పారిశుధ్యం పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.. చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు మంత్రి నారాయణ..

## 47 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల ప్రకటన

అమరావతి,మార్చి28(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే మెజార్టీ పదవుల్లో కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలను కూర్చోబెట్టిన ప్రభుత్వం.. మరో 47 మార్కెట్ కమిటీలకు చైర్మన్లను ప్రకటించింది.. 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి.. ఆ తర్వాత వారి పేర్లను ప్రకటించింది.. తాజాగా ప్రకటించిన 47 ఏఎంసీ చైర్మెన్ల పదవుల్లో 37 టీడీపీ నేతలకు, 8 జనసేన పార్టీ నేతలకు, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల చైర్మెన్లను ప్రకటించనుంది తెలుగుదేశం పార్టీ.. ఇక, కూటమి ప్రభుత్వం ప్రకటించిన 47 మార్కెట్ కమిటీ–లకు సంబంధించిన.. కమిటీలతో పాటు–.. కమిటీ–చైర్మన్‌గా ఎంపికైన నేతల పేర్లు.. వారు ఏ పార్టీకి చెందినవారు అనే విషయాన్ని జాబితాగా విడుదల చేశారు.

## వల్లభనేని వంశీకి భారీషాక్

అమరావతి, మార్చి28(సాక్ష్యం): వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి భారీ షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి చుక్కెదురైంది. ఈ కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ ఎస్టీ



కోర్టు డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రాసిక్యూషన్ తరపు వాదనలను తాము పరిగణనలోకి తీసుకోలేదని తెలిపింది. అలాగే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఐఓకు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారని ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం వెల్లడించింది.

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

అమరావతి, మార్చి28(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల జాతర మొదలైంది. 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం చైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ..



సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ చైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల చైర్మెన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

# పోలవరాన్ని 72శాతం పూర్తి చేసిన బాబు

### మిగతా 28శాతం పూర్తి చేయలేక పోయిన జగన్
### మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు,మార్చి28 : 2014-19 నందు పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించి 72 శాతం చంద్రబాబు పూర్తి చేశారని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఐదేళ్లపాటు ఏలిన జగన్ మిగా 28శాతం పూర్తి చేయకుండా నిధులు ఖర్చు చేశారని మండిపడ్డారు. శుక్రవారం మంత్రి పాలకొల్లులోని టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాడు మధుకాన్ కాంట్రాక్టర్ను రద్దుచేసి రాజశేఖర్ రెడ్డి మొదటి విధ్వంసం చేస్తే.. 2019 నందు రివర్స్ టెండరింగ్ పేరు చెప్పి 17 నెలలు ఏజెన్సీ లేకుండా జగన్ రెండో విధ్వంసం చేశారని మంత్రి చెప్పారు. జగన్ పోలవరం గురించి మాట్లాడుతుంటే రావణాసురుడు రాముడు గురించి, రాక్షసులు యజ్ఞాలు యాగాలు గురించి మాట్లాడుతున్నట్టు– ఉందని మంత్రి చెప్పారు. భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం ఇలా అన్ని ప్రాజెక్టులకు డయాఫ్రమ్ వాల్ ఉంటు–ందని అంటే ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటు–ందో తెలియని వ్యక్తి పోలవరం గురించి మాట్లాడడమా అని ఎద్దేవా చేశారు. పోలవరం నాకు అర్థం కాలేదు, అందుచేత ఎవరికీ అర్థం కాదు పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేము అన్న ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రికి పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా ..అని ప్రశ్నించారు.

2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే, 2021 జూన్, డిసెంబర్, 2022 జూన్ అంటూ అంటే డయాఫ్రం



వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి సిఎం జగన్ అసెంబ్లీలో మాట్లాడాడని చెప్పారు. పోలవరం చరిత్రలో ఫేజ్–1, ఫేజ్–2 అంటూ 41.15 మరియు 45.72 మీటర్లకు తీసుకువచ్చింది జగన్ అన్నారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థం 17,500 క్యూసెక్కుల నుండి 9 వేలుకు, 6 అడుగుల వేలుకు తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. 9 నెలలు కూటమిపాలన లో పోలవరం కు రూ. 5052 కోట్లు– అడ్వాన్స్ గా చంద్రబాబు సాధించారు అన్నారు. 829 కోట్లు– నిర్వాసితులు ఖాతాలో చంద్రబాబు జమ చేశారు అన్నారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి అన్నారు. ఎగువ కాపర్ డ్యాం బలోపేతానికి బట్రస్ డ్యాం పనులు జరుగుతున్నాయి అన్నారు. జగన్ విధ్వంస ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు అని మంత్రి నిమ్మల హెచ్చరించారు. ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందో తెలియని వ్యక్తి కూడా పోలవరం గురించి మాట్లాడటమా? పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమన్న మాజీ మంత్రికి ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అన్నారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే.. అసలు డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థం తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్. 9 నెలల కూటమి పాలనలో పోలవరానికి చంద్రబాబు రూ.5,052 కోట్లు– అడ్వాన్స్‌గా సాధించారు. రూ.829 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతానికి బట్రస్ డ్యామ్ పనులు జరుగుతున్నాయి. జగన్ ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని నిమ్మల మండిపడ్డారు.

# కిమ్స్ ఎదుట అంజలి బంధువుల ఆందోళన

### న్యాయం చేయాలంటూ పలువురు మద్దతు

రాజమండ్రి,మార్చి28(సాక్ష్యం): రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్‌లో విధి నిర్వహణలో ఉండగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వైద్య విద్యార్థిని అంజలి ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుంది. దీంతో ఆస్పత్రి వద్ద బంధువులు, మద్దతుదారులు ఆందోళనకు దిగారు. ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య కొట్టు–మిట్టాడుతున్న మెడికల్ విద్యార్థినికి మద్దతుగా బంధువులు, మహిళా సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మెడికల్ విద్యార్థిని అంజలికి మెరుగైన వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సీఎం, డిప్యూటీ–సీఎం, హోం మంత్రి స్పందించాలని కోరుతున్నారు . అంజలి ఆత్మహత్యాయత్నానికి కారకుడైన కిమ్స్ హాస్పిటల్ సూపర్వేజర్ దీపక్ ను కఠినంగా శిక్షించాలి, దీపక్ పై అత్యాచారం కేసులు నమోదు చేయాలంటూ నినాదాలు చేశారు.. ఇక, అంజలి ఆత్మహత్యాయత్నం ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్, పోలవరం మాజీ ఎమ్మెల్యే బాలరాజు డిమాండ్ చేస్తున్నారు. అంజలికి న్యాయం చేయాలని కోరారు. అంజలి ఆత్మహత్యకు కారకుడైన కిమ్స్ హాస్పిటల్ సూపర్వైజర్ దీపక్ ఓ టీడీపీ నేత అల్లుడని, దీపక్ ను కాపాడటానికి టీడీపీ నేతలు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. అందుకే ఈ కేసు విషయంలో పోలీసులు తప్పుడు రిపోర్టులు పెడుతున్నారని విమర్శించారు. అంజలి కేసులో కూటమి ప్రభుత్వం స్పందించాలని, అంజలికి సరైన న్యాయం జరగకపోతే బాధిత కుటుంబాల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.. రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్ సూపర్వైజర్ దీపక్ లైంగిక వేధింపులు కారణంగా మనస్థాపనతో అంజలి.. పాయిజన్ తీసుకోవడం వలన మజిల్స్ దెబ్బతిని వెంటిలేటర్ మీద ఉంది.. బ్రెయిన్ కి డ్యామేజ్ అవ్వడంతో వెంటిలేటర్ సపోర్ట్ తో డైలీ మానిటరింగ్ చేస్తున్నారు.. ఎంఆర్ఐ స్కానింగ్ కూడా చేశారు. మిగతా అవయవాలు రికవరీ అవుతున్నప్పటికీ బ్రెయిన్ రికవరీ లేటుగా ఉంది..

బీపీ అన్నీ బాగానే ఉన్నాయని, రికవరీ అనుమానాస్పదంగా ఉందని, అది ఎలా మారుతుందో చెప్పలేమని, నేచురల్ గా రికవరీ అవ్వాలి తప్ప, ఎస్యూరెన్స్ ఇవ్వలేమని వైద్యులు స్పష్టం చేశారు. బ్రెయిన్ డామేజ్ ఎక్కువగా ఉందని, ఇంకా బ్రెయిన్ డెడ్ అవ్వలేదని తెలిపారు. మరోవైపు, ఆత్మహత్యాయత్నంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న దువ్వాడ మాధవరావు దీపక్ ను ప్రకాష్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. రాజమండ్రి నగరంలోని కిమ్స్ బొల్లినేని ఆసుపత్రిలో ఏజీఎం దీపక్.. ఇదే ఆస్పత్రిలో ఫార్మాలజిస్ట్ గా పని చేస్తున్న అంజలిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లు– ఆరోపణలున్నాయి.. ఈ క్రమంలో అంజలి ఆత్యహత్యాయత్నం చేసుకున్నట్లు–.. ఆమె ముందుగా రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు భావిస్తున్నారు. మరోపక్క బాధిత విద్యార్థిని తండ్రి, బంధువులు.. అంజలికి ఈ స్థితి రావడానికి దీపకే కారణమని బలంగా చెబుతున్నారు. ఈ క్రమంలో అంజలి తండ్రి ఫిర్యాదుతో పాటు–, బయటపడ్డ.. సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు




దర్యాప్తు చేపట్టారు. 2 రోజులుగా పరారీలో ఉన్న దీపక్ ని పోలీసులకు చిక్కడంతో.. మీడియా ముందు ప్రవేశపెట్టారు. దీపక్ పై ఫిర్యాదుల ఆధారంగా పలు సెక్షన్లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దీపక్ ను రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించి, మరలా అవసరమైన మేరకు కస్టడీకి కోరి.. మరలా తదుపరి విచారణ సాగిస్తామన్నారు. ఈ కేసులో నిందితుడు అరెస్ట్ తో ముగిసిపోయిందని భావించవద్దని డీఎస్పీ భవ్య కిషోర్ స్పష్టం చేశారు. కాగా, 9 నెలలుగా కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ లో ఫార్మలాజిస్ట్ గా నల్లపునాగ అంజలి పనిచేస్తున్నారన్నారు. అయితే.. అప్పటినుండి దీపక్ ఆమెకు దగ్గరగా ఉంటు–న్నట్లు– తెలియ వచ్చింది.. ఏజీఎంగా పనిచేస్తున్న దీపక్ ప్రేమ పేరుతో ఆమె వెనకే తిరుగుతూ.. లైంగికంగా వేధించేవాడని.. ప్రేమించానని నమ్మించి, శారీరకంగా ఇబ్బందులు పెట్టడం కూడా జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. అంజలిని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడన్న బాధతో.. ఈనెల 23న అంజలి సూసైడ్ నోట్ రాసి ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆమె కళ్లు తిరిగి పడిపోయిందని సమాచారం ఇవ్వడంతో.. వారి కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అంజలి రూమ్ వద్ద డైరీలో సూసైడ్ నోట్ దొరకడం వల్ల.. దీపక్ వేధింపులు బయట పడ్డాయన్నారు. ఆ సూసైడ్ నోట్ తో పాటు, ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా చేసుకుని దువ్వాడ మాధవరావు దీపక్ పై వివిధ కఠిన సెక్షన్లతో కేసు నమోదు చేశామన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాలతో.. రెండు రోజులుగా పరారీలో ఉన్న అతని కోసం గాలించి ఈరోజు పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అతనిని రిమాండ్ కు తరలించనున్నట్లు– డీఎస్పీ భవ్య కిషోర్ వెల్లడించారు. అయితే. ప్రస్తుతం ఇప్పటికీ అంజలికి కిమ్స్ ఆస్పత్రిలోనే వైద్య చికిత్సలు అందిస్తున్నారన్నారు. ఆమె ఇప్పటికీ అపస్మారక స్థితిలోనే ఉన్నట్లు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులు అక్కడే ఉన్నట్లు తెలిపారు. వారి సొంత వైద్యుడు కూడా ఉన్నారన్నారు. అయితే.. ఇప్పటికీ ఆమె మాట్లాడే స్థితిలో లేదని డీఎస్పీ వెల్లడించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలని, సంబంధిత ఆసుపత్రి వర్గాలకు తెలియజేస్తామని డీఎస్పీ వెల్లడించారు.

## ట్రూఅప్ ఛార్జీల పేరుతో భారం మోపొద్దు

### గూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన

తాడేపల్లిగూడెం,మార్చి28(సాక్ష్యం): ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపొద్దని, పెంచిన విద్యుత్ భారాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపు లో భాగంగా తాడేపల్లిగూడెం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జయలక్ష్మి థియేటర్ దగ్గర ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు.అనంతరం ఏఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు పేరుతో మరోసారి రాష్ట్ర ప్రజలమీద భారాలు మోపాడాన్ని ఆయన ఖండించారు. గత ప్రభుత్వం హయాంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ భారాలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికి తీరా అధికారంలోకి వచ్చిన కుటమి ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే ఎక్కువ విద్యుత్ భారాలు మోపుతున్నారని, స్మార్ట్ మీటర్లు సరవేగంగా బిగిస్తున్నారని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో ట్రూఆఫ్ చార్జీలు, అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యుత్ చట్టంలో భాగంగా స్మార్ట్ మీటర్ల ను బిగిస్తున్నారని ఆయన అన్నారు. ఎపిఇపిడిసిఎల్ పరిధి విజయనగరం జిల్లా నుండి పశ్చిమ గోదావరి జిల్లా వరకు ఐదు జిల్లాల్లో వాణిజ్య సముదాయాలకు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొదట అమర్చిన తరువాత ఇళ్ళకు అమర్చాలని ప్రభుత్వ ఆలోచన అని,



సర్దుబాటు– చార్జీలు పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగు బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు.ట్రూఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై 8114 కోట్ల రూపాయలు భారాలు వేయడం వల్ల గృహ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పట్టణ నాయకులు కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ టిడిపి కూటమి దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు.ఎన్నికల ముందు టిడిపి, జనసేన, బిజెపి విద్యుత్ చార్జీల పై చేసిన విమర్శలు అధికారం చేపట్టాక మరిచి పోయిందని ఆయన అన్నారు.టిడిపి కూటమి ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఎసిబికి చిక్కిన అవినీతి చేపలు

### లక్ష లంచం తీసుకుంటుండగా పట్టివేత

కాకినాడ,మార్చి28(సాక్ష్యం): ఎసిబిఇ మరో భారీ అవినీతి చేప చిక్కింది. లక్ష రూపాయల లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డిలు ఏసీబీ అధికారులకు చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.



గ్యాస్ ఏజెన్సీ బదలాయింపు కోసం వెళితే లంచడం అడగడంతో అతను ఎసిబిని ఆశ్రయించారు. దీంతో ఎసిబి అధికారులు వలపన్ని అవనీతి చేపలను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి.. వీరిద్దరిని వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తునికి చెందిన ఆర్. రమేశ్‌బాబు తన భార్య పేరిట ఉన్న సమత గ్యాస్ ఏజెన్సీని కొన్ని కారణాల వల్ల తన పేరు మీదకు మార్చాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. అందుకు ఆయన రూ.లక్ష డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆనందరావు నుంచి రూ. లక్ష, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి నుంచి రూ.25వేలు, అనధికారికంగా ఉన్న మరో రూ.80వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ వెలుగుల జగదీశ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును దర్యాప్తు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# దెబ్బకొట్టిన దూకుడు మంత్రం

ఐపీఎల్ 2025 సీజన్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో అదిరిపోయే ఆరంభాన్ని అందుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఊహించని పరాజయం ఎదురైంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో గురువారం ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన సన్‌రైజర్స్ హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. అసాధారణ బౌలింగ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను తక్కువ స్కోర్‌కు కట్టడి చేసిన లక్నో సూపర్ జెయింట్స్.. ఆ తర్వాత విధ్వంసకర బ్యాటింగ్‌తో అలవోక విజయాన్నందుకుంది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాబ్ బలమే.. బలహీనమైంది. దూకుడు మంత్రం దెబ్బకొట్టింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో విఫలమైన ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. లీగ్ ఆరంభంలోనే ఎదురైన ఈ పరాజయం సన్‌రైజర్స్ హైదరాబాద్ లుకలకలను భయటపెట్టింది. నికోలస్ పూరన్ విధ్వంసంతో పాటు లక్నో సూపర్ జెయింట్స్ అద్భుత బౌలింగ్.. పతనాన్ని శాసించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కాస్త అదృష్టం కూడా కలిసి రాలేదు. బౌలింగ్ విభాగం వైఫల్యంతో పాటు ప్రత్యర్థి బ్యాటర్లకు తగిన ప్రణాళికలు రచించకపోవడం సన్‌రైజర్స్ ఓటమికి కారణమయ్యాయి.ఇన్నింగ్స్ ఆరంభంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను శార్దూల్ ఠాకూర్ దెబ్బతీసాడు. మూడో ఓవర్‌లోనే ఓపెనర్ అభిషేక్ శర్మ(6), గత మ్యాచ్ సెంచరీ హీరో ఇషాన్ కిషన్(0) వరుస బంతుల్లో పెవిలియన్ చేర్చాడు. దాంతో సన్‌రైజర్స్ పరుగుల విధ్వంసానికి గండి పడింది. ప్రణాళిక బద్ధంగా ఫుల్లర్ లెంగ్త్ డెలివరీలతో ఈ ఇద్దరి బ్యాటర్లను శార్దూల్ ఠాకూర్ ఔట్ చేశాడు. ఈ ఇద్దరిలో ఒకరు పవర్ ప్లే పూర్తయ్యేవరకు ఆడినా ఫలితం మరోలా ఉండేది. ఆరంభంలో రెండు వికెట్లు కోల్పోయినా... నితీష్ కుమార్ రెడ్డి సాయంతో ట్రావిస్ హెడ్ తనదైన శైలిలో చెలరేగి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. కానీ ట్రావిస్ హెడ్‌కు నితీష్ కుమార్ రెడ్డి నుంచి సరైన సహకారం లభించలేదు. బౌండరీలు బాదడంలో నితీష్ కుమార్ రెడ్డి తడబడ్డాడు. మరోవైపు దూకుడుగా ఆడిన ట్రావిస్ హెడ్‌ను ప్రిన్స్ యాదవ్ స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. అనంతరం హెన్రిచ్ క్లాసెన్‌ను రనౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. నితీష్ కుమార్ రెడ్డి ఇచ్చిన రిటర్న్ క్యాచ్ అందుకునే క్రమంలో ప్రిన్స్ యాదవ్ చేతుల నుంచి జారిన బంతి నాన్‌స్ట్రైకర్ వికెట్లను తాకింది. దాంతో హెన్రిచ్ క్లాసెన్ దురదృష్టవశాత్తు రనౌట్‌గా వెనుదిరిగాడు. క్లాసెన్ కాసేపు ఉన్నా.. ట్రావిస్ ఔటవ్వకపోయినా.. సన్‌రైజర్స్ అదనంగా మరో 30 పరుగులు చేసేది. అప్పుడు ఫలితం మరోలా ఉండేది. నికోలస్ పూరన్ విధ్వంసకర బ్యాటింగ్ సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. మార్క్‌రమ్ త్వరగానే ఔటైనా.. మిచెల్ మార్ష్‌తో కలిసి పూరన్ ఆకాశమే హద్దుగా చెలరగాడు. సిమర్జిత్ సింగ్ వేసిన తొలి ఓవర్‌లో 17 పరుగులు పిండుకున్న పూరన్.. 7-10 ఓవర్ల మధ్య ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఆడమ్ జంపా ఓవర్‌లో 19, హర్షల్ పటేల్ బౌలింగ్‌లో 15 పరుగులు బాది 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. మిచెల్ మార్ష్‌తో కలిసి అతను 43 బంతుల్లోనే 116 పరుగుల భాగస్వామ్యం జోడించి లక్నో విజయానికి బాటలు వేసాడు.లక్నో బ్యాటర్లను కట్టడి చేయడంలో సన్‌రైజర్స్ బౌలర్లు తేలిపోయారు. దాంతో లక్నో పవర్ ప్లేలోనే 77 పరుగులు చేసింది. ముఖ్యంగా పూరన్‌ను కట్టడి చేయలేకపోయాడు. మిడ్ వికెట్, డీప్ మిడ్ వికెట్ దిశగా ఎక్కువగా షాట్స్ ఆడిన అతన్ని అడ్డుకోలేక పోయారు. లక్నో బ్యాటర్లకు తగ్గట్లు బౌలింగ్ వేయడంలో సన్‌రైజర్స్ బౌలర్లు తడబడ్డారు. చివరకు పూరన్, మార్ష్‌ను కమిన్స్ ఔట్ చేసినా.. జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఆరంభం లోనే పూరన్‌ను ఔట్ చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది.





# స్పిన్ ను అవలీలగా ఎదుర్కొంటున్న కోహ్లీ

**ప్రత్యర్థులు ఎవరైనా వారి ఆలోచన విరాట్ కోహ్లీ గురించే!. అతడిని ఎలా కట్టిడి చేయాలి? ఎలా ఒత్తిడికి గురిచేయాలనే చూస్తారు ప్రత్యర్థి బౌలర్లు. కొన్నేళ్లుగా స్పిన్ బౌలింగ్‌తో కోహ్లీని కట్టిడి చేయడంలో విజయం సాధించారు. పేస్ బౌలింగ్‌లో కోహ్లీ గ్యాప్ చూసుకుని పరుగులు రాబట్టగలడు. కానీ స్పిన్ ఎదుర్కొవడంలో కొంత ఇబ్బందికి గురవుతాడు. ఇదే ప్రత్యర్థి జట్లకు ఇన్నాళ్లు అవకాశంగా మారింది. అయితే గతేడాది నుంచి ఆ పరిస్థితి మారింది. కింగ్ కోహ్లీ స్లో బౌలర్లను ఎదుర్కునేందుకు గేమ్ ప్లాన్ మార్చాడు. స్పిన్‌ను ఎదుర్కొని నిలబడేందుకు ప్రణాళికలు రచించాడు.**

శుక్రవారం చెపాక్ వేదిగా చెన్నైతో మ్యాచ్ జరుగుతోంది. అయితే ఇక్కడ స్పిన్ బౌలర్లదే ఆదిపత్యం. అశ్విన్, జడేజా, నూర్ అహ్మద్ వంటి ప్రమాదకర స్పిన్నర్లను కోహ్లీ ఎదుర్కొనున్నాడు. దీంతో గేమ్ ప్లాన్ మార్చిన విరాట్- వీరిని ఎలా తట్టుకోగలడు అనేది ఆసక్తిగా మారింది. ఐపీఎల్ 2025 తొలి మ్యాచ్‌లోనే కోహ్లీ ఉద్దేశం స్పష్టంగా కనిపించింది. అతడు కేవలం 36 బంతుల్లో 59 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇది స్పిన్‌కు వ్యతిరేకంగా అతని విధానంలో స్పష్టమైన మార్పును ప్రతిబింబిస్తుంది. విరాట్ ఎప్పటిలాగే ఫ్లూయెంట్‌గా బ్యాటింగ్ చేస్తున్నాడని- స్పిన్‌పై కోహ్లీ అప్రోచ్‌ను చూసిన ఆర్‌సీబీ మెంటర్, బ్యాటింగ్ కోచ్ దినేష్ కార్తీక్ అన్నాడు."అతడు(కోహ్లీ) ఇటీవల స్పిన్ బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా వైట్ బాల్ క్రికెట్‌లో. అయితే నేను గణాంకాల గురించి లోతుగా వెళ్లదలచుకోలేదు. కానీ టీ20 వరల్డ్ కప్ ఫైనల్ వంటి పెద్ద మ్యాచ్‌లను చూస్తే- అలాంటి సమయాల్లో కోహ్లీ జట్టులో కీలకంగా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ చూసుకున్నా- ఆ మెగా టోర్నీలో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన రెండో ప్లేయర్ కోహ్లీనే. అయితే అది స్పిన్ బౌలింగ్ ఎదుర్కొకుండా సాధ్యం కాదు." అని దినేశ్ అన్నాడు. గణాంకాలకు అతీతంగా కోహ్లీలో ఉన్న ఇంకా మెరుగుపడాలనే తపన ప్రత్యేకంగా నిలుస్తుందని చెప్పాడు దినేశ్ కార్తిక్. ఇటీవల జరిగిన ఆర్‌సీబీ ట్రైనింగ్ సెషన్- కోహ్లీలో మేటిగా ఆడాలనే తపనను మరింత బలపరిచిందని అన్నాడు."ఈరోజు మీరు అతడితో మాట్లాడినా- అతడు మరో షాట్‌పై పనిచేయాలని అనుకుంటాడు. కోహ్లీ కెరీర్ ఈ స్టేజ్‌లో ఉన్నా, అతడు తన గేమ్ కు ఎంతో కొంత ఇంకా యాడ్ చేయాలని అనుకుంటాడు. దాన్ని బట్టి అర్థమవుతుంది అతడిలో ఎంత ఆకలి ఉందో. అతడు కేవలం మరింత మెరుగుపడాలని, స్థాయిని పెంచాలని కోరుకుంటున్నాడు. అదే అతడిని ప్రత్యేక ఆటగాడిగా నిలిచేలా చేస్తోంది" అని దినేశ్ కార్తిక్ వెల్లడించాడు.

# టీ20 ప్రపంచకప్ కు శ్రేయస్ ను ఎంపిక చేయండి

## ఇంగ్లాండ్ దిగ్గజం, మాజీ కెప్టెన్ మైకేల్ వాన్

ఈ ఏడాది నుంచి శ్రేయస్ ఎంత ఫామ్ లో ఉన్నడానేది అందరికీ తెలిసిందే. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ లో అనుకోకుండా తుదిజట్టులో దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న శ్రేయస్ ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఆ సిరీస్ తో పాటు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని భారత్ నెగ్గడంలో తను కీలకపాత్ర పోషించాడు. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన భారత క్రికెటర్ గా నిలిచాడు. అయితే అలాంటి ఆటగాడిని భారత టీ20 జట్టులో ఎందుకు ఆడించడం లేదని ఇంగ్లాండ్ దిగ్గజం, మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ ప్రశ్నించాడు. తను సూపర్ ఫామ్ లో ఉన్నాడని, తన ఆటతీరు టీ20లకు అతికినట్లుగా సరిపోతుందని తాజా ఐపీఎల్ ఇన్నింగ్స్ చూస్తే తెలుస్తోందని వ్యాఖ్యానించాడు. అయితే ఇండియా సెలెక్టర్లు తనని ఎందుకని పొట్టి ఫార్మాట్లో ఆడించడం లేదో తెలియడం లేదని వ్యాఖ్యానించాడు. తాజాగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో 97 పరుగుల అజేయ ఇన్నింగ్స్ తో శ్రేయస్ దుమ్ము రేపాడు. తన సెంచరీ కోసం చూసుకోకుండా, చివర్లో బ్యాటింగ్ శశాంక్ సింగ్ కు ఇవ్వడం అందరి మనసులను దోచింది.

ఈ ఇన్నింగ్స్ గరించి వాన్ మాట్లాడాడు. మెగాటోర్నీలోని ఫామ్ నే ఐపీఎల్లోనూ కొనసాగించాడని కితాబిచ్చాడు. ముఖ్యంగా స్పిన్నర్లను అలవోకగా ఎదుర్కొంటూ భారీ సిక్సర్లను బాదాడని, మైదానం నలువైపులా తను షాట్లు ఆడాడని పేర్కొన్నాడు.

ఇక 2023లో జరిగిన వన్డే ప్రపంచప్ లో సత్తా చాటిన శ్రేయస్.. ఒక్క ఫైనల్లో మాత్రమే విఫలమయ్యాడని గుర్తు చేశాడు. మరోవైపు 2023లో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టును కోల్పోయాక దేశవాళీల్లో తన సత్తా చాటాడు. పరుగుల వరద పారించడంతో తిరిగి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. నిజానికి గత నెలలో ఇంగ్లాండ్ తో జరిగిన తొలి వన్డేలో అతనికి తుది జట్టులో చోటు లేదు. అయితే గాయం కారణంగా చివరి నిమిషంలో మ్యాచ్ నుంచి కోహ్లీ తప్పుకోవడంతో శ్రేయస్ ను జట్టులోకి ఎంపిక చేశారు. అప్పటి నుంచి తను జట్టులో రెగ్యులర్ సభ్యునిగా మారిపోయాడు. వచ్చే టీ20 ప్రపంచకప్ భారత్, శ్రీలంకలో జరుగుతుందని, అలాగే వన్డే ప్రపంచకప్ కూడా సౌతాఫ్రికాలో నిర్వహిస్తారని వాన్ తెలిపాడు. అక్కడ పిచ్ లు ఇప్పుడు నెమ్మదిగా మారాయని, ఈ పిచ్ లలో శ్రేయస్ అద్భుతంగా ఆడగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు.


ఇప్పటికైన టీ20 ప్రపంచకప్ ప్రణాఎళికల్లో శ్రేయస్ లాంటి అనుభవం గల ప్లేయర్ ని చేరిస్తే బాగుంటుందని వ్యాఖ్యానించాడు. మూడు ఫార్మాట్లలో కేవలం వన్డేల్లో మాత్రమే శ్రేయస్ రెగ్యులర్ గా ఆడుతున్నాడు.



## సీఎస్‌కే మిడిలార్డర్ బలహీనంగా ఉంది

### ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు

ఈ మ్యాచ్‌కు ముందు ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా.. చెన్నై సూపర్ కింగ్స్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆ జట్టులో పెద్ద సమస్య ఉందని అభిప్రాయపడ్డాడు. 'ఆర్‌సీబీతో తలపడే సీఎస్‌కే జట్టులో ఓ సమస్య ఉంది. రాహుల్ త్రిపాఠిని ఓపెనర్‌గా ఎందుకు ఆడిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. రాహుల్ త్రిపాఠి ఓపెనర్‌గా రావడం చూసి నేను ఆశ్చర్యపోయాను. రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్ ఓపెనింగ్ చేస్తారని భావించాను. కానీ సీఎస్‌కే రాహుల్ త్రిపాఠిని ఓపెనర్‌గా ఆడించింది. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో రాహుల్ త్రిపాఠి విఫలమయ్యాడు. ఈ ఒక్క మ్యాచ్ ప్రదర్శనతో సీఎస్‌కే అతన్ని తప్పించచదు. ఆటగాళ్లు విఫలమైనా అవకాశాలు ఇవ్వడం ఆ జట్టు నైజం. కాబట్టి రాహుల్ త్రిపాఠి మరికొన్ని మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా ఆడనున్నాడు. దాంతో రుతురాజ్ గైక్వాడ్ ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్ చేస్తాడు. అతను 20 ఓవర్ల పాటు క్రీజులో ఉండాలనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ అతను ఔటైతే.. రచిన్ రవీంద్ర ఆ బాధ్యత తీసుకుంటాడనేది వారి ఆలోచన. అయితే సీఎస్‌కే మిడిలార్డర్ బలహీనంగా ఉంది. శివమ్ దూబే, దీపక్ హుడా, సామ్ కరణ్ తొలి మ్యాచ్‌లో విఫలమయ్యారు. సింగిల్ డిజిట్‌కే వెనుదిరిగారు. ఇది ఆందోళన పరుస్తోంది. వారి వైఫల్యం కారణంగా ముంబైతో చిన్న లక్ష్యాన్ని చేధించేందుకు తడబడ్డారు. యువ స్పిన్నర్ విఘ్నేష్ పుతుర్ బౌలింగ్‌ను ఆడేందుకు ఇబ్బంది పడ్డారు. ఆర్‌సీబీపై విజయం సాధించాలంటే మిడిలార్డర్‌లో ఒక్కరైనా రాణించాలి.'అని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. గత సీజన్‌లో సీఎస్‌కేతో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సంచలన విజయాన్ని అందుకున్న ఆర్‌సీబీ.. ఆ జట్టును వెనక్కినెట్టి మరీ ప్లే ఆఫ్స్ చేరింది. ఆ సమయంలో ఆర్‌సీబీ అభిమానులు అతిగా సంబరాలు చేసుకోగా.. చెన్నై ఫ్యాన్స్ బాగా హర్ట్ అయ్యారు. దాంతో ఇరు జట్ల మధ్య పోరు భారత్-పాక్ మ్యాచ్‌లా మారింది. తాజా మ్యాచ్‌లో గెలిచి.. గత సీజన్‌లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలని కసితో ఆర్‌సీబీ ఉంది.



## అందరి దృష్టిని ఆకర్షిస్తున్న

# అనికేత్

క్రికెట్‌లో ఏ బ్యాటరైనా పరుగుల వరద పారించాలనే క్రీజులోకి దిగుతాడు. ఒక్కో బౌలర్‌ను లక్ష్యంగా చేసుకొని ఎడాపెడా బాదేయాలని చూస్తాడు. ఈ క్రమంలో ఫలానా బంతిని బౌండరీనే బాదాలి లేదా స్టాండ్స్ లోకి పంపాలి అని ఏ ప్లేయర్ కూడా ఆలోచించడు. అతడి దృష్టంతా కేవలం బంతిని కచ్చితంగా, బలంగా బాదడంపైనే ఉంటుంది. అయితే ఐపీఎల్‌లో మాత్రం సన్‌రైజర్స్ బ్యాటర్ ఇప్పటివరకు ఓన్లీ సిక్స్‌లే బాదాడు.23ఏళ్ల అనికేత్ వర్మ ఈ సీజన్‌లోనే రాజస్థాన్ తో మ్యాచ్‌లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఒక సిక్స్‌తో 7 పరుగులు చేశాడు. ఇక తాజాగా శుక్రవారం లఖ్‌నవూతో మ్యాచ్‌లో సన్ రైజర్స్ యంగ్ బ్యాటర్ అనికేత్ అందరి దృష్టి ఆకర్షించాడు. హెన్రిచ్ క్లాసెన్ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన అనికేత్, వచ్చి రాగానే సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. 276.92 స్ట్రైక్‌రేట్ తో 13 బంతుల్లోనే 36 పరుగులతో చిన్నపాటి విధ్వంసం సృష్టించాడు. ఈ ఇన్నింగ్స్‌లో 5 సిక్స్‌లు ఉన్నాయి. అలా ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో 6 సిక్స్‌లు బాదాడు. ఇందులో ఒక్క ఫోర్ కూడా లేకపోవడం విశేషం.ఉత్తర్‌ప్రదేశ్ ఝాన్సీకి చెందిన అనికేత్(22) మధ్యప్రదేశ్ తరపున దేశవాళీ క్రికెట్ ఆడాడు. గురువారం విధ్వంసం సృష్టించిన ఈ క్రికెటర్ ఐపీఎల్‌లోకి రాకముందు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడాడు. అండర్ 23ల్లో కర్ణాటకతో జరిగిన మ్యాచ్‌లో అనికేత్ ప్రతిభ బయటపడింది. చెన్నైలో జరిగిన బుచ్చిబాబు టోర్నమెంట్ సహా ఇతర ఫార్మట్లలోనూ అనికేత్ సెంచరీలు బాదాడు.మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్- %వీురూ% 200పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి అనికేత్ ఔరా అనిపించాడు. భోపాల్ లెపార్డ్స్ తరఫున ప్రాతినిధ్యం వహించిన ఈ కుర్రాడు 32 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. ఇలా వెలుగులోకి వచ్చిన అనికేత్‌ను సన్‌రైజర్స్ గతేడాది జరిగిన మెగా వేలంలో రూ.30లక్షల బేస్ ప్రైస్‌కు కొనుగోలు చేసింది.



# 2 మ్యాచ్ ల్లోనే 6 వికెట్లతో పర్పుల్ క్యాప్

## సత్తా చాటుతున్న శార్దూల్ ఠాకూర్

శార్దూల్ ఠాకూర్.. ఈ సీజన్ లో ఈ పేరు టాక్ ఆఫ్ ద టౌన్ మాదిరిగా అయిపోయింది. నిజానికి గత ఐదు నెలలుగా తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు అనుభవించాడు. గోడకు కొట్టిన బంతిలా ఎగిసి, రివ్వున దూసుకొచ్చాడు. అభిమానులు ముద్దుగా లార్డ్ అని, మ్యాన్ ఆఫ్ గోల్డెన్ ఆర్మ్ అని శార్దూల్ ను పిలుచుకుంటారు. గతంలో కీలకదశలోతన వికెట్లు తీయడం, పరుగులు చేయడంతో ఆపేరు వచ్చింది. ప్రస్తుతం ఐపీఎల్లో అత్యంత విజయవంతమైన బౌలర్ గా నిలిచి, పర్పుల్ క్యాప్ హెూల్డ్ చేస్తున్నాడు. అలాంటి ఆటగాడిని గత ఏడాది జరిగిన వేలంలో ఏ జట్టు కొనుగోలు చేయలేదంటే ఆశ్చర్యమే. ఆ తర్వాత రీప్లేస్ మెంట్ గా లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వచ్చి, ఏకంగా కెరీర్ బెస్ట్ ను కూడా నమోదు చేశాడు. తన జర్నీ వింటుంటునే స్ఫూర్తి దాయకం. 33 ఏళ్ల శార్దూల్.. ఏడాదిన్నర కిందటి వరకు టీమిండియాలో రెగ్యులర్ ఆటగాడిగానే ఉండేవాడు. అయితే ఆ తర్వాత గాయాలు, ఫామ్ కోల్పోవడంతో జట్టులో నుంచి చోటు కోల్పోయాడు. డిసెంబర్ 2023 తర్వాత తను జాతీయ జట్టు తరపున ఆడలేదు. అయితే దేశవాళీల్లో మాత్రం క్రమం తప్పకుండా పాల్గొంటూ తన స్కిల్స్ ఇంప్రూవ్ చేసుకున్నాడు. కీలకదశలో వికెట్లు తీయడంతోపాటు బ్యాటర్ గా కూడా ధాటిగా ఆడగల సిసలైన ఆల్ రౌండర్ గా తన పట్టును మరింత పెంచుకున్నాడు.ఇక గతేడాది కచ్చితంగా శార్దూల్ ను ఐపీఎల్ జట్లు కొనుగోలు చేస్తాయని భావించినా, ఆఖరిని అతను అన్ సోల్డ్ గా మిగిలాడు. అయితే దేశవాళీ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ, రంజీట్రోఫీలో సత్తా చాటి అందరి ఫోకస్ లో పడ్డాడు. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ చేయనుండటంతో అతని గురించి కొన్ని ఫ్రాంచైజీలు ఆలోచించాయి. ఇక, ఈ దశలో కౌంటీలో ఆడటం కోసం ఎస్సెక్స్ తో ఆల్మోస్ట్ ఒప్పందం కుదుర్చుకునే దశలో శార్దూల్ కు అనుకోని ఆఫర్ వచ్చింది. లక్నో మెంటార్, దిగ్గజ పేసర్ జహీర్ ఖాన్.. ఫోన్ చేసి, లక్నో తరపున ఆడేందుకు సిద్ధంగా ఉండాలని, రీప్లేస్ మెంట్ గా తనను తీసుకుంటామని చెప్పాడు. ఇక ఐపీఎల్ ప్రారంభానికి ముందు నిర్వహించిన ట్రైనింగ్ సెషన్లకు శార్దూల్ హాజరయ్యి, జట్టులో భాగమయ్యాడు. రూ.2 కోట్ల బేస్ ధరకు తనను లక్నో కొనుగోలు చేసింది. ఇక తొలి మ్యాచ్ లో ఢిల్లీపై రెండు వికెట్లు తీసిన శార్దూల్, పటిష్టమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న సన్ రైజర్స్ పై విశ్వరూపం ప్రదర్శించాడు. కెరీర్ బెస్ట్ (4-34)తో సత్తా చాటి, ఓవరాల గా ఆరు వికెట్లతో పర్పుల్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. దీంతో ఒక్కసారిగా తను హాట్ టాపిక్ అయ్యాడు. నిజానికి లక్నో బౌలింగ్ లైనప్ గాయాల కారణంగా బలహీన పడింది. తొలి మ్యాచ్ లో అవేశ్ ఖాన్, మోసిన్ ఖాన్, మయాంక్ యాదవ్, ఆకాశ్ దీప్ సింగ్ లాంటి ప్లేయర్లు పాల్గొనలేదు. ఇందులో మోసిన్ ఖాన్ గాయంతో టోర్నీకి దూరం కాగా, అతని ప్లేస్ లో శార్దూల్ వచ్చాడు. ఇక రెండో మ్యాచ్ లో అవేశ్ కూడా రావడంతో లక్నో బౌలింగ్ బలపడింది. మొత్తానికి ఒకదశలో అన్ సోల్డ్ గా మిగిలి, పట్టుదలతో తిరిగి ఐపీఎల్ ఆడుతున్న శార్దూల్.. లక్నోకు పెద్ద దిక్కుగా మారడంపై పలువురు ప్రశంసిస్తున్నారు.



# ఘనంగా జరిగిన లవ్ యువర్ ఫాదర్ ప్రీ రిలీజ్ ఈవెంట్! ఏప్రిల్ 4న విడుదల!

దివంగత లెజెండరీ సింగర్ SP బాలసుబ్రహ్మణ్యం తనయుడు సింగర్ SP చరణ్ చాలా ఏళ్ళ తర్వాత 'లైఫ్' (లవ్ యువర్ ఫాదర్) అనే సినిమాతో మళ్ళీ రీ ఎంట్రీ ఇస్తున్నారు. మనీషా ఆర్ట్స్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్స్ పై కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో ఈ లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) సినిమా రాబోతుంది. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా SP చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా.. వంటి నటీ నటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాకు సీనియర్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్ కి ముఖ్య అతిథిగా MLA మల్లా రెడ్డి గారు వచ్చారు.




ఈ సందర్భంగా హీరో శ్రీ హర్ష మాట్లాడుతూ.. ముందుగా ముఖ్య అతిథి మల్లా రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. మల్లా రెడ్డి గారు ఈ సినిమాలో నటించి ఉంటే బాగుండని కోరారు. ఆయన ఈ సినిమాలో నటించి ఉంటే, పాన్ వరల్డ్ సినిమా అయ్యేదని, ఆయన నటించకపోవడం వల్ల పాన్ ఇండియా సినిమా అయ్యిందని అన్నారు. అలాగే శ్రీ హర్ష ఈ సందర్భంగా తన తల్లి దండ్రులను గుర్తు చేసుకున్నారు. ఈ సినిమాని నిర్మించిన తన తండ్రి రామ స్వామి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సినిమాని ఇంత అద్భుతంగా తీసిన డైరెక్టర్ పవన్ కేతరాజుకి ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. మణి శర్మ లాంటి మ్యూజిక్ డైరెక్టర్ తన సినిమాకి సంగీతం ఇవ్వడం తన అదృష్టమని అన్నారు. అలాగే సింగర్ SP చరణ్, నటుడు ప్రవీణ్ తో కలిసి పని చెయ్యడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వారితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అలాగే ఈ సినిమాలో తనతో పని చేసిన కో స్టార్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనని, తన సినిమాని ఆదరించాలని, తనని ఎల్లప్పుడూ దీవించాలని ప్రేక్షకులను శ్రీ హర్ష కోరారు.

ఇక MLA మల్లా రెడ్డి గారు మాట్లాడుతూ.. ముందుగా ప్రేక్షకులకు నమస్కారాలు తెలిపారు. ఈ సినిమాని పాన్ ఇండియా భాషల్లో తీశారని తెలిసి ఆశ్చర్యపోయా అన్నారు. హీరో శ్రీ హర్ష తమిళ హీరో విజయ్ కంటే స్మార్ట్ గా ఉన్నారని అన్నారు. హీరోయిన్ కషిక కపూర్ మంచి కసి కసిగా బాగుందని సరదాగా అన్నారు. శ్రీ హర్ష తమ కాలేజీ స్టూడెంట్ అని, వాళ్ళ తండ్రి తమ కాలేజీ ప్రిన్సిపాల్ అని, వీళ్ళు సినిమా చెయ్యడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అలాగే ఈ సినిమాలో పని చేసిన నటినటులకి అభినందనలు తెలిపారు. డైరెక్టర్ ప్రవీణ్ కేతరాజుని ఇంత అద్భుతమైన సినిమా తీసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఈవెంట్ కోసం తాను అసెంబ్లీ పనులు మానుకొని మరీ వచ్చానన్నారు. ఈ సినిమా కచ్చితంగా చాలా పెద్ద హిట్ అవ్వాలని, ప్రేక్షకులు ఈ సినిమాని ఆదరించి పాన్ ఇండియా హిట్ చెయ్యాలని MLA మల్లా రెడ్డి కోరారు.

ఇక డైరెక్టర్ పవన్ గారు మాట్లాడుతూ.. తమని దీవించడానికి వచ్చిన ముఖ్య అతిథి మల్లా రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశం ఇచ్చినందుకు నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చరణ్ గారు ఈ సినిమా చేయబట్టే చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. బాల సుబ్రహ్మణ్యం గారు చరణ్ గారిని మనకు గిఫ్ట్ గా ఇచ్చారని ఆయన్ని పొగడ్తలతో ముంచెత్తారు. బాల సుబ్రహ్మణ్యం గారు ఎక్కడున్నా కూడా చరణ్ గారిని, మమ్మల్ని దీవిస్తూ ఉంటారని అన్నారు. సినిమాలో చరణ్ గారి ప్రతి షాట్ ఎంజాయ్ చేశానని అన్నారు. బాలు గారు లేని లోటు చరణ్ తో తీరిపోయిందని అన్నారు. చరణ్ గారు ఇచ్చిన కోపరేషన్ వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది అన్నారు. అలాగే నటుడు ప్రవీణ్ కి కూడా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రఘుబాబు, ఇతర నటి నటులకి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ సినిమాకి పని చేసిన సీనియర్ టెక్నీషియన్స్ శ్యామ్ గారు, మణి శర్మ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి టాప్ టెక్నీషియన్స్ తో పని చెయ్యడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.

ఇక సింగర్ SP చరణ్ మాట్లాడుతూ.. వేదిక మీద ఉన్న పెద్దలందరికి నమస్కారం తెలిపారు. అలాగే ఈ సినిమాని హిట్ చేయబోతున్న ప్రేక్షకులకు నమస్కారం తెలిపారు. తన క్యారెక్టర్ ని అద్భుతంగా డిజైన్ చేసిన డైరెక్టర్ పవన్ కేతరాజు గారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే నిర్మాతలు రామస్వామి రెడ్డి గారికి, కిషోర్ రాఠీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హీరో శ్రీ హర్ష ఈ సినిమా కోసం చాలా కష్ట పడ్డారని, వారణాసిలో ఆయన పడ్డ కష్టాన్ని గుర్తు చేశారు.
ఈ సినిమాతో శ్రీ హర్షకి మంచి సక్సెస్ ఇవ్వాలని ప్రేక్షకులని కోరారు.అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా నటించినందుకు కషికకి థాంక్స్ చెప్పారు. అలాగే ఎంతో సపోర్టింగ్ యాక్ట్ చేసిన నటుడు ప్రవీణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. షూటింగ్ లో ప్రవీణ్ తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. స్టేజిపై చక్కగా పాట పాడారు. ఇంతమంచి సినిమాలో తాను పాడేందుకు అవకాశం ఇవ్వనందుకు కోపంగా ఉన్నానని సరదాగా అన్నారు.

# 'మ్యాడ్ స్క్వేర్' చిత్రంపై ప్రేమను కురిపిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు : సక్సెస్ ప్రెస్ మీట్ లో చిత్ర బృందం

తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూసిన 'మ్యాడ్ స్క్వేర్' సినిమా థియేటర్లలో అడుగుపెట్టింది. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందిన 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం, నేడు(మార్చి 28) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రానికి మొదటి షో నుంచే విశేష స్పందన లభిస్తోంది. మొదటి భాగానికి రెట్టింపు వినోదం 'మ్యాడ్ స్క్వేర్'లో ఉందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో షో షోకి వసూళ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, తమ ఆనందాన్ని పంచుకుంది.

చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "మా మ్యాడ్ స్క్వేర్ సినిమా తెలుగు రాష్ట్రాలలో ఉదయం 8 గంటల షోతో మొదలై, సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది.
అన్ని షోలు హౌస్ ఫుల్ అవుతున్నాయి. భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. కొన్ని ఏరియాల్లో మ్యాడ్ క్లోజింగ్ కలెక్షన్స్, మొదటిరోజే మ్యాడ్ స్క్వేర్ కి వచ్చే అవకాశముంది. మేము ముందు నుంచి చెబుతున్నట్టు, ప్రేక్షకులను నవ్వించడమే లక్ష్యంగా ఈ సినిమాని రూపొందించాము. ఆ విషయంలో విజయం సాధించాము. ఈ వేసవిలో ప్రేక్షకులు మా సినిమా చూసి బాగా నవ్వుకోవాలని కోరుకుంటున్నాము. కుటుంబ ప్రేక్షకులకు కూడా ఈ సినిమా బాగా నచ్చుతుంది." అన్నారు.

నిర్మాత హారిక సూర్యదేవర మాట్లాడుతూ, "మా సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ముందుగా కృతజ్ఞతలు. మా కష్టానికి తగ్గ ఫలితం దక్కడం చాలా సంతోషంగా ఉంది. కాలేజ్ స్టూడెంట్స్ మాత్రమే కాకుండా, ఫ్యామిలీ ఆడియన్స్ కూడా సినిమాకి వస్తున్నారు. సినిమా చూస్తూ




అందరూ నవ్వుతూనే ఉన్నారు. అన్ని థియేటర్లలోనూ ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. నిర్మాతగా ఇలాంటి మరిన్ని మంచి సినిమాలు అందించాలని ఉంది." అన్నారు.

దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, "సీక్వెల్ కదా మొదటి భాగంతో పోలుస్తారనే టెన్షన్ తోనే థియేటర్ కి వెళ్ళాము. ప్రేక్షకులంతా ఎంజాయ్ చేస్తుంటే, దీనికోసమే కదా మనం సినిమా తీసింది అనే ఫీలింగ్ వచ్చింది. సంగీత దర్శకులు భీమ్స్ గారికి, థమన్ గారికి ధన్యవాదాలు. ఎడిటర్ నవీన్ నూలి క్రిస్పీ రన్ టైంతో సినిమాకి బ్యాక్ బోన్ గా నిలిచారు. మేము సర్ ప్రైజ్ లా దాచిన సునీల్ గారి పాత్రకి మంచి స్పందన రావడం సంతోషంగా ఉంది. అందరూ థియేటర్ కి వెళ్ళి, సినిమా చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను." అన్నారు.

కథానాయకుడు నార్నె నితిన్ మాట్లాడుతూ, "మ్యాడ్ స్క్వేర్ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మేము ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన లభిస్తోంది. థియేటర్ లో ప్రేక్షకులు గోల చేసుకుంటూ సినిమా చూస్తుంటే, మాటల్లో చెప్పలేనంత ఆనందం కలిగింది." అన్నారు.

కథానాయకుడు రామ్ నితిన్ మాట్లాడుతూ, "ప్రేక్షకులు మ్యాడ్ ని అంత పెద్ద సక్సెస్ చేసినందుకే మ్యాడ్ స్క్వేర్ వచ్చింది. మ్యాడ్ స్క్వేర్ ని చూసి కూడా అలాగే ఎంజాయ్ చేస్తున్నారు, అలాగే నవ్వుతున్నారు. మాకు ఇంతకంటే ఆనందం ఏముంటుంది. నవ్విస్తే ఇంత ఆనందం ఉంటుందని, ఇప్పుడే తెలిసింది. మా సినిమాపై ఇంతటి ప్రేమ కురిపిస్తున్న ప్రేక్షకులకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు." అన్నారు.

కథానాయకుడు సంగీత్ శోభన్ మాట్లాడుతూ, "మా దర్శకుడు కళ్యాణ్ శంకర్ గారు, నిర్మాత నాగవంశీ గారు ముందే చెప్పారు.. నవ్వించడానికి ఈ సినిమా తీశామని. ప్రేక్షకులు అదే అంచనాలతో థియేటర్ కి వచ్చి, సినిమా చూసి బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పట్ల చాలా ఆనందంగా ఉన్నాము." అన్నారు.

నటి ప్రియాంక జవాల్కర్ మాట్లాడుతూ, "థియేటర్ లో నా పాత్రకి ఈ స్థాయి స్పందన లభిస్తుందని అసలు ఊహించలేదు. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. ఇలాంటి విజయవంతమైన సినిమాలో భాగం కావడం సంతోషంగా ఉంది." అన్నారు.

# ఇండియన్ సినిమాలో 22 ఏళ్ల నటప్రస్థానం పూర్తిచేసుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్

విసుగును వీడి..విజయం కోరి.. విరామం ఎరుగక పనిచేయలోయ్.. అసాధ్యమనేది అసలే లేదని, చరిత్ర నేర్పెను పవిత్ర పాఠం అన్న కవి మాటలు లక్ష్యం దిశగా పయనం సాగించే ప్రతి వ్యక్తి విషయంలో అక్షర సత్యాలు. విజయమనేది ఏ ఒక్కర్ని రాత్రికి రాత్రే వరించదు. తన బలము, బలహీనతలను బేరిజు వేసుకుని, జయపజయాలను సమానంగా స్వీకరిస్తూ, ఉన్నత లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో శ్రమించే వ్యక్తులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఆత్మవిశ్వాసంతో, సంకల్పంతో సాధించలేనిది ఏమీ లేదు అని నిరూపిస్తారు. సరిగ్గా పైన చెప్పిన విషయాలు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విషయంలో అక్షర సత్యాలు. ఈ రోజు ఆయనకు ఐకాన్‌స్టార్ అనే కిరీటం, ప్రపంచస్థాయి గుర్తింపు, ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు.. ఇవన్నీ రాత్రికి రాత్రే వరించలేదు.. దీని వెనుక 22 ఏళ్ల పట్టుదల, ఆత్మవిశ్వాసం, అనుకున్నది సాధించాలనే తపన అతన్ని కార్యోన్ముఖుడిని చేసింది. 'గంగోత్రి' సమయంలో ఆయన ఓ సాధారణ హీరో.. ఇప్పుడు ప్రపంచ స్థాయి గుర్తింపు, భారతదేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న హీరోల్లో ఒకరిగా నిలిచాడు. 'పుష్ప-2- చిత్రంతో భారతదేశంలోనే అత్యధిక వసూళ్ల సాధించిన తొలిచిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పి విజయపథంలో దూసుకెళ్లిన ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తొలిచిత్రం 'గంగోత్రి' విడుదలై నేటికి 22 ఏళ్లు... అంటే నటుడిగా ఐకాన్‌స్టార్ 22 ఏళ్లు పూర్తిచేసుకున్నాడు...
గంగోత్రి సినిమాతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన అల్లు అర్జున్, తనపై వచ్చిన విమర్శలను సవాల్‌గా తీసుకున్నాడు.. మలిచిత్రం 'ఆర్య'లో తన మేకోవర్‌తో అందర్ని ఆశ్చర్యపరిచాడు. ఆ చిత్రంలో వన్‌సైడ్ లవర్ ఆర్యగా ఆయన నటనకు వచ్చిన ప్రశంసలు అన్నీ ఇన్నీ కావు. ఇక ఈ చిత్రమే ఆయన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ నిలిచింది. ఇక సినిమా సినిమాకు ఇంతింతయు, నటుడింతయు అన్న చందాన తన స్టార్‌డమ్‌ను పెంచుకుంటూ ఎవరూ ఊహించని ఉన్నతస్థానంలో నిలిచాడు. ఈ రోజు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అంటే క్రేజీ పాన్ ఇండియా స్టార్, ఆయన డేట్స్ కోసం బాలీవుడ్‌లో కూడా ప్రముఖ నిర్మాణ సంస్థలు, దర్శకులు వెయిట్ చేస్తున్నారంటే ఆయన క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక అల్లు అర్జున్ ఆర్య-2, పరుగు, బన్నీ,హ్యాపీ, వంటి కమర్షియల్ సినిమాల మధ్యలో 'వేదం' వంటి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలో నటించి నటుడిగా మరో మెట్టు ఎదిగాడు. గోన గన్నారెడ్డి వంటి చరిత్ర యోధుడి పాత్రలో నటించి ఇలాంటి పాత్రలు కూడా తాను చేయగలనని నిరూపించుకున్నాడు. అంతేకాదు తెలుగు సినీ పరిశ్రమలో మొట్టమొదటి సారి సిక్స్ ప్యాక్ బాడీ చూపించిన హీరోగా 'దేశ ముదురు'లో కనిపించి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురిచేశాడు. అప్పట్లో ఆయన సిక్స్ ప్యాక్ హాట్‌టాపిక్‌గా మారింది. డీజే దువ్వాడ జగన్నాథం, బద్రీనాథ్ చిత్రల్లో వైవిధ్యమైన పాత్రలో మెప్పించి అల్లు అర్జున్ ఏ సినిమా చేసిన ఆ పాత్రలోకి ఒదిగిపోయేవాడు. ఇద్దరమ్మయిలతో, నా పేరు సూర్య వంటి చిత్రాలతో మెప్పించిన ఈ ఐకాన్‌స్టార్ సరైనోడు, రేసుగుర్రం చిత్రాలతో కమర్షియల్ చిత్రాల పవర్ ఏమిటో నిరూపించాడు. ఇక త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఆయన నటించిన జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి, అల వైకుంఠపురం చిత్రాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలి. త్రివిక్రమ్ దర్శకత్వంలో నటించిన మొదటి రెండు చిత్రాలు కమర్షియల్‌గా మంచి విజయాలు సాధించడమే కాకుండా, నటుడిగా ఆయన స్థాయిని పెంచాయి. అల వైకుంఠపురం చిత్రాన్ని పూర్తి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా అన్ని వర్గాల వారిని అలరించడమే కాకుండా వసూళ్లలో తెలుగు సినీమా చరిత్ర రికార్డును తిరగరాసింది.ఇక ఆర్య చిత్రంతో ఆయన కెరీర్‌ను టర్న్ చేసిన దర్శకుడు సుకుమార్, అల్లు అర్జున్‌ను పుష్ప చిత్రంలో పుష్పరాజ్‌గా ఓ చరిత్రను తిరగరాసే పాత్రను సృష్టించాడు. ఆ పాత్రలో ఆయన నటించిన విధానంతో ఇండియా లెవల్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అల్లు అర్జున్ అభిమానులు సంపాందించుకున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో ఘనవిజయం సాధించిన ఈ చిత్రంలో తన నటనకు ఉత్తమ నటుడిగా అత్యంత ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ జాతీయ అవార్డును అందుకున్నాడు. ఇప్పటి వరకు ఏ తెలుగు హీరోకు దక్కని గౌరవం దక్కించుకున్నాడు. ఇక ఇటీవల 'పుష్ప-2లో ఆయన నటనకు ప్రపంచమంతా ప్రశంసలు కురిపించారు. బాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా పుష్ప-2 రికార్డులు సాధించింది. అంతేకాదు భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఈ సినిమా కొత్త రికార్డులను క్రియేట్ చేసిన సంగతి తెలిసింది. అంతేకాదు ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అసామాన్య నటనా ప్రతిభకు త్వరలోనే మరిన్ని అవార్డులు కైవసం చేసుకుంటాడని సినీ విశ్లేషకులు చెబుతున్నారు..





# ఉగాది రోజున నందమూరి బాలకృష్ణ 'ఆదిత్య 369' రీ-రిలీజ్ ఫంక్షన్!

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' 4K డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో ఏప్రిల్ 4న రీ రిలీజ్ కానుంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమా రీ-రిలీజ్ సందర్భంగా మార్చి 30, ఉగాది రోజున నందమూరి బాలకృష్ణ తో సహా చిత్రంలోని నటీ నటులు, సాంకేతిక నిపుణులతో హైదరాబాద్ లో రీ- రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్.

ఈ సందర్భంగా శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ "నందమూరి బాలకృష్ణ గారు రెండు విభిన్న పాత్రల్లో అలరించి, మా సంస్థకి భారీ విజయాన్ని, చిరస్మరణీయ గుర్తింపుని అందించిన "ఆదిత్య 369" చిత్రాన్ని ఏప్రిల్ 4న రీ-రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆ సంతోషాన్ని పంచుకోవడానికి మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, మీడియా సమక్షంలో ఈ ఉగాదికి రీ-రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశాము. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గారు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. చక్కని థియేటర్లు కూడా లభించడంతో వైభవంగా రీ-రిలీజ్ చేస్తున్నాం" అన్నారు.

# ఆసక్తికరంగా "కర్మణ్యే వాధికారస్తే" టీజర్

వర్తమాన నేర ప్రపంచంలో జరుగుతున్న ఘటనల ఆధారంగా వైవిధ్యభరితమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం "కర్మణ్యే వాధికారస్తే". ఈ నేర ప్రపంచంలో జరిగే ఉదంతాలను కర్తవ్యమే దైవంగా భావించే ఒక పోలీసు అధికారుల బృందం ఏవిధంగా ఎదుర్కొంది అనేది ఈ చిత్రం యొక్క కథాంశం.


అమర్ దీప్ చల్లపల్లి దర్శకత్వం వహించారు. తొలి ప్రయత్నంలోనే తన దర్శకత్వ శైలితో ఆకట్టుకున్నారు. ఉషస్విని ఫిలిమ్స్ పతాకంపై డి ఎస్ ఎస్ దుర్గా ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. భాస్కర్ సామల సినిమాటోగ్రఫీ అందించారు. గ్యానీ సంగీతం సమకూర్చారు. కథ- సంభాషణలు శివకుమార్ పెళ్లూరు అందించారు. శత్రు, బ్రహ్మాజీ, 'మాస్టర్' మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించగా...పృథ్వీ, శివాజీ రాజా, శ్రీ సుధా, బెనర్జీ, అజయ్ రత్నం తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఐరా దయానంద్ రెడ్డి ఈ చిత్రం తో పరిచయమవుతున్నారు.

విశాఖపట్నం, హైదరాబాద్ లలో చిత్రీకరణ జరుపుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రసాద్ ఫిలిం ల్యాబ్, సారధి స్టూడియోస్ లో నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సన్నద్ధమవుతోంది. తాజాగా ఈ విభిన్నమైన యాక్షన్ ఎంటర్టైనర్ నుంచి టీజర్ విడుదలై ఆద్యంతం ఉత్కంఠభరితంగా నిలిచి చిత్రం పై మరింత ఆసక్తిని రేకెత్తించింది.



# కొత్త లుక్స్‌తో హల్‌చల్ చేస్తున్న అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. గెహరాయియా, ఖో గయే హమ్ కహా, కంట్రోల్, కాల్ మీ బే వంటి ప్రాజెక్ట్‌లలో ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756